**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 27-06-2025 | సంపుటి : 11 | సంచిక : 150 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు

మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఏరిపారేస్తాం
ఏపి బ్రాండ్‌ను గత పాలకులు తుంగలో తొక్కారు
అడ్డొచ్చిన వారిని తొక్కేస్తూ ముందుకు వెళతాం
గుంటూరు మారథాన్‌లో సిఎం చంద్రబాబు నాయుడు

గుంటూరు,జూన్ 26: రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు. మారితే మారండి.. మారకపోతే ఏపీలో ఉండే అర్హత లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ది పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు. ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా దేగకన్ను వేశామని చెప్పుకొచ్చారు. 26 జిల్లాల్లో నార్కొటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈగల్ సెల్స్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, స్కూళ్లలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. మద్యం ఆదాయంలో 2 శాతాన్ని గంజాయి నిర్మూలనకు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వం గంజాయి కట్టడిపై దృష్టి పెట్టలేదని సీఎం చంద్రాబాబు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే గతంలో తెదేపా కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధాన్ని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పోతామన్నారు. యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం




శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. 'రాబోయే రోజుల్లో ముఠా కక్షలకు వీల్లేదు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ తెదేపా. మతసామరస్యాన్ని కపాడుతాం. విద్వేషాలు రెచ్చగొట్టేవారిని అణిచివేస్తాం. గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం చెబుతాం. గంజాయిని నిర్మూలించడం ప్రభుత్వం బాధ్యతే కాదు... అందరు కలిసి చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలి. ప్రజల్ని మెప్పించి ఓట్లు వేయించుకోండి.. తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశంలో మొత్తం గంజాయి సాగులో 50శాతం ఏపీ, ఒడిశా నుంచే పండించారు. నాడు ఈ కార్యకలాపాలకు విశాఖ కేంద్రంగా ఉండటం బాధ కలిగించిందని సీఎం అన్నారు. ' గంజాయికి బానిసలవ్వడం వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. గంజాయి వినియోగం వల్ల అసాంఘిక చర్యలకు పాల్పడుతూ జీవితం నాశనం చేసుకుంటున్నారు. మెడికల్ షాపుల్లోనూ మత్తుపదార్థాలు అమ్ముతున్నారు. 'ఈగల్' పేరుతో గంజాయిపై రాష్ట్ర వ్యాప్తంగా డేగ కన్ను ఉంటుంది. ఇప్పటికైనా మారకపోతే రాష్ట్రంలో ఉండేందుకు అర్హత లేదు. ఎవరైనా



ఆడబిడ్డల జోలికి వస్తే.. అదే వారికి చివరి రోజు అవుతుంది. 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశాం. 1972కు మెసేజ్ పంపితే కాపాడే బాధ్యత తీసుకుంటాం. మద్యం ఆదాయంలో 2శాతం డ్రగ్స్ నిర్మూలనకు ఖర్చు చేస్తాం. రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో 56 డీఅడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి సినీనటులు కూడా ముందుకురావాలి. ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు..



పుష్కర ఘాట్ వద్ద అఖండ గోదావరి ప్రాజెక్టు )కు ఇవాళ(గురువారం) ఉదయం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ( శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు కందుల దుర్గేష్ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరం అన్నారు. అలాగే డొక్కా సీతమ్మ, ఆదికవి నన్నయ్యకు జన్మనిచ్చిన నేల గోదావరి ప్రాంతమని పేర్కొన్నారు. మరోవైపు రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు.

**యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు..** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో పర్యాటక రంగంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా అభివృద్ధి చేస్తున్నాయని ప్రశంసించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర మంత్రి షెకావత్ సహకారం అందించారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు కోసం షెకావత్ సహకారం అందించారని కొనియాడారు. ఏపీలో 974 కిలోమీటర్ల నదీ తీరం ఉందని, విదేశాల్లో నదీ తీరాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసిన విధంగా అఖండ గోదావరి ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. 2035 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

**టూరిజం స్పాట్‌గా హేవలాక్ రైల్వే వంతెన..** రాజమండ్రి వద్ద గోదావరిపై 127 సంవత్సరాల చరిత్ర ఉన్న హేవలాక్ రైల్వే వంతెనను టూరిజం స్పాట్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. రాజమండ్రి రూరల్ బొమ్మూరులో రూ.15 కోట్లతో నిర్మాణం చేపట్టిన సైన్స్ మ్యూజియాన్ని కేంద్ర మంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే దివాన్ చెరువు వద్ద రూ.30 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన చేయనున్నారు.

**పటిష్ట భద్రత ఏర్పాట్లు...** అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వస్తున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ రహితంగా నిర్వహిస్తున్నామని, తాగునీటికి ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పుష్కర్‌ఘాట్ వద్ద గజ ఈతగాళ్లు, రెస్క్యూ బోట్లను అందుబాటులో ఉంచామన్నారు.

# మోదీ విజన్, చంద్రబాబు ప్లానింగ్‌తో ఏపీ అభివృద్ధి

విజయవాడ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్లానింగ్‌తో ఏపీలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా రూ.450 కోట్లను వివిధ ప్రాజెక్ట్‌ల కింద ఖర్చు చేశామని వెల్లడించారు. టూరిజం శాఖ తరపున ఏడు ప్రాజెక్ట్‌లకు ఈ నిధులు వెచ్చించామని తెలిపారు. ఇవాళ(గురువారం) రాజమండ్రిలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పర్యటించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అఖండ గోదావరి, సైన్స్ సెంటర్, ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. చంద్రబాబుని కలిసి పలు ప్రాజెక్ట్‌లపై కూడా చర్చించామని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని చెప్పారు. పర్యాటకులు స్వేచ్ఛగా అక్కడ ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. మరో పదిహేను రోజుల్లో అక్కడ పర్యాటకుల సందడి మొదలవుతుందని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.



# పాకిస్థాన్‌పై మరోసారి నిప్పులు చెరిగిన రక్షణ మంత్రి

బీజింగ్, జూన్ 26: ఉగ్రవాద చర్యలకు ఊతం ఇచ్చేలా వ్యవహరిస్తున్న పాకిస్థాన్‌పై భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరోసారి నిప్పులు చెరిగారు. గురువారం చైనాలో షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీవో) సమావేశం జరిగింది. ఈ సమావేశం లో సభ్య దేశాలకు చెందిన రక్షణ శాఖ మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడు తూ.. పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని ఖండిం చారు. ఈ ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా మాట్లాడాలంటూ సభ్య దేశాల ప్రతినిధులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం భారత్ హక్కు అంటూ కుండ బద్దలు కొట్టారు.కొన్ని దేశాలు సీమాంతర ఉగ్రవాదాన్ని ఒక విధాన పరికరంగా మలుచుకున్నాయన్నారు. ఈ తరహా ద్వంద విధానాలకు స్థానం లేదంటూ ఎస్‌సీవో సభ్య దేశాలకు ఆయన స్పష్టం చేశారు. అటువంటి దేశాల చర్యలను ఏ మాత్రం ఉపేక్షించకుండా ఖండించాలని ఆయా సభ్య దేశాలకు రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు.

# గోల్కొండ జగదాంబ మహంకాళి బోనాల ఉత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి

హైదరాబాద్,జూన్26:ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు - 2025 ప్రారంభోత్సవం సందర్భంగా లంగర్ హౌజ్ చౌరస్తా లో శ్ర గోల్కొండ జగదాంబ మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించి ,అమ్మవారికి తొలి బోనం సమర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ కార్యక్రమంలో పాల్గొన్న జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన ,సిపి సివి ఆనంద్ ,కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,ఇతర ముఖ్య నేతలు అధికారులు..మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూఆషాఢ మాస బోనాలు శుభాకాంక్షలు తెలిపారు.హైదరాబాద్ సాంప్రదాయాలు ఆచారాలు ప్రపంచస్థాయిలో గుర్తించదగిన ఆషాఢ మాస బోనాలు.ఈరోజు తొలి బోనం గోల్కొండ జగదాంబ మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు,అమ్మవారికి బోనం సమర్పించడం జరిగింది.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేబినెట్ మొత్తం ప్రభుత్వం తరుపున ముఖ్యమైన దేవాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారుహైదరాబాద్ ప్రజలు వచ్చే భక్తులకు మంచి ఆతిధ్యం ఇచ్చేలా అంగరంగ వైభవంగా జరుపుకోవాలి

# ఏపీలో సైబర్ క్రైమ్స్‌పై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి: రఘురామ

అమరావతి: సైబర్ క్రైమ్స్‌పై ఏపీలో ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు ) పేర్కొన్నారు. ఇవాళ(గురువారం) ఏపీ అసెంబ్లీ కమిటీ హాల్లో రఘు రామకృష్ణమరాజు నేతృత్వంలో పిటిషన్ల కమిటీ సమావేశం జరిగింది. పిల్లలు, మహిళలు బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్నారని వెల్లడించారు. టెక్నాలజీ ద్వారా ప్రజలను నిండా ముంచేస్తున్నారని అన్నారు. పిటిషన్ కమిటీలో సైబర్ క్రైమ్,



బెట్టింగ్ యాప్‌లపై చర్చించామని తెలిపారు రఘురామ.సైబర్ క్రైమ్‌లు ఏపీలో బాగా పెరిగిపోత ున్నాయని రఘురామ చెప్పారు. లోన్ యాప్‌లో మొదట రూ.10 వేలు ఇచ్చి.. ఆ తర్వాత రూ.20,0 00 కట్టాలని వేధిస్తున్నాం ని అన్నారు. ఏపీలో ఆన్‌లైన్ జూదం నివారణకు ఎలాంటి చట్టాలు అమలు చేయాలనే విషయంపై చర్చించామని తెలిపారు. శాసనసభ పనిదినాలు పెంచాలనే పిటిషన్‌లు కూడా ప్రజల నుంచి వస్తున్నాయని వెల్లడించారు. ఇకపై ప్రతీ 15రోజులకోసారి పిటిషన్ల కమిటీ సమావేశమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణలో బెట్టింగ్ యాప్‌ల బారిన పడి 960 మంది మరణించారని.. . ఏపీలో ఎంతమంది నష్టపోయారో తెలియదు, లెక్కలేదని చెప్పారు రఘురామ.

# పార్టీలకు జూబ్లీ పరీక్ష

హైదరాబాద్, జూన్ 26, తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో తరచూ ఉప ఎన్నికలు వచ్చేవి. బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉద్యమ సమయంలో రాజీనామా చేసేవారు. అయితే ప్రస్తుతం ఉప ఎన్నికలు సిట్టింగ్ ప్రతినిధులు మరణించడంతో వస్తున్నాయి. గతేడాది కంటోన్మెంట్ స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి. ఇది బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. కానీ కాంగ్రెస్ గెలిచింది. ఇక త్వరలో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నికలు జరుగునున్నాయి. ఇది కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానమే. ఈ స్థానంలో ఎవరు గెలుస్తారనేది ఉత్కంఠగా మారింది.తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్రవ్యాప్త దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఈ ఉప ఎన్నిక, ప్రధాన పార్టీల మధ్య ప్రతిష్ఠాత్మక పోరుగా మారింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలను సిద్ధం చేస్తుండగా, తాజా సర్వే ఫలితాలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఎంఐఎం పాత్ర, అభ్యర్థుల ఎంపిక, సామాజిక సమీకరణాలు ఈ ఎన్నిక ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశాలుగా మారాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రధాన పార్టీలకు కీలక పరీక్షగా మారింది. కాంగ్రెస్ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సీటును గెలుచుకోవాలని గట్టి పట్టుదలతో ఉంది. 2023 ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక్క సీటు కూడా గెలవలేని కాంగ్రెస్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం సాధించి ఊపు మీద ఉంది. ఈ ఊపును జూబ్లీహిల్స్‌లో కొనసాగించాలని భావిస్తోంది. రేవంత్ రెడ్డి, అభ్యర్థి ఎంపికను హైకమాండ్‌కు వదిలేస్తూ, నాయకులు స్వయంగా ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేశారు. అయితే, కాంగ్రెస్ నుంచి మాజీ క్రికెటర్ మహ్మద్ అజహరుద్దీన్ తానే పోటీ చేస్తానని ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది.? మరోవైపు, బీఆర్ఎస్‌కు ఈ సీటు సిట్టింగ్ స్థానం కావడంతో దాన్ని నిలబెట్టుకోవడం ప్రతిష్ఠాత్మకంగా మారింది. పార్టీ నుంచి రెండుసార్లు విజయం సాధించిన మాగంటి గోపీనాథ్ కుటుంబానికే టికెట్ ఇవ్వాలని భావిస్తోంది. గోపీనాథ్ సతీమణి సునీతను బరిలోకి దింపే ఆలోచనలో ఉన్నప్పటికీ, ఆమె సమ్మతం కోసం వేచి చూస్తోంది. ప్రత్యామ్నాయంగా, విష్ణువర్ధన్‌రెడ్డి పేరు కూడా పరిశీలనలో ఉంది. సర్వేల ద్వారా నియోజకవర్గ ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది.? బీజేపీ కూడా ఈ ఎన్నికను తేలిగ్గా తీసుకోవడం లేదు. టీడీపీ, జనసేనతో కలిసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపాలని భావిస్తోంది. ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త పేరు అభ్యర్థిగా వినిపిస్తుండడం గమనార్హం. ఈ మూడు పార్టీలు సర్వేలు నిర్వహిస్తూ, నియోజకవర్గంలో తమ అవకాశాలను అంచనా వేస్తున్నాయి.తాజా సర్వే ఫలితాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఏ పార్టీకి ఏకపక్ష ఆధిపత్యం లేదని స్పష్టం చేస్తున్నాయి. బీఆర్ఎస్‌కు మాగంటి గోపీనాథ్ కుటుంబంపై సానుభూతి ఉన్నప్పటికీ, గెలుపు హామీ కాదని సర్వేలు సూచిస్తున్నాయి. సునీత బరిలోకి దిగితే బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, ఆమె నిర్ణయం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, అధికార పార్టీకి విజయావకాశాలు గణనీయంగా పెరుగుతాయని సర్వేలు తెలిపాయి. ఎంఐఎం స్వతంత్రంగా పోటీ చేస్తే, ఓట్ల చీలిక బీఆర్ఎస్‌కు కలిసిరావచ్చని కొన్ని నివేదికలు అంచనా వేస్తున్నాయి.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సామాజిక సమీకరణాలు, ముఖ్యంగా మైనారిటీ ఓట్లు, ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశంగా మారాయి. ఎంఐఎం పోటీ చేస్తుందా లేదా ఏ పార్టీకి మద్దతు ఇస్తుందనేది ఇంకా అస్పష్టంగా ఉంది. కాంగ్రెస్, ఎంఐఎం నాయకత్వంతో చర్చలు జరుపుతూ, వారి మద్దతును రాబట్టే ప్రయత్నంలో ఉంది. ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, నియోజకవర్గంలోని మైనారిటీ ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మళ్లే అవకాశం ఉంది. అదే సమయంలో, ఎంఐఎం స్వతంత్ర అభ్యర్థిని నిలబెడితే, ఓట్ల చీలిక బీఆర్ఎస్‌కు ప్రయోజనం చేకూర్చవచ్చు.అభ్యర్థుల ఎంపిక ఈ ఎన్నికలో నిర్ణాయక పాత్ర పోషిస్తుంది. బీఆర్ఎస్ మాగంటి కుటుంబంపై ఆధారపడుతుండగా, కాంగ్రెస్‌లో అజహరుద్దీన్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ, హైకమాండ్ నిర్ణయం కోసం నాయకులు ఎదురుచూస్తున్నారు. బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా ఒక పారిశ్రామికవేత్తను బరిలోకి దింపే అవకాశం ఉంది, ఇది నియోజకవర్గంలో కొత్త డైనమిక్స్‌ను తీసుకురావచ్చు. సర్వేల ప్రకారం, స్థానిక సమస్యలపై పట్టు, అభ్యర్థి బలం, పార్టీ వ్యూహం ఫలితాన్ని నిర్ణయిస్తాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక ఘట్టంగా మారింది. బీఆర్ఎస్‌కు సిట్టింగ్ సీటును కాపాడుకోవడం, కాంగ్రెస్‌కు అధికార బలంతో సీటును గెలుచుకోవడం, బీజేపీకి మిత్రపక్షాలతో కొత్త ఒరవడి సృష్టించడం ప్రతిష్ఠాత్మకంగా మారాయి.

## ఇక ఏడాదికి రెండుసార్లు సీబీఎస్ఈ ఎగ్జామ్స్

హైదరాబాద్, జూన్ 26,ఏడాదిలో రెండు సార్లు పదో తరగతి పరీక్షల నిర్వహణకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఆమోదం తెలిపింది. ఈ విధానం 2026 నుంచి అమలులోకి వస్తుందని పేర్కొంది. అంటే 2026 నుంచి ఏడాదికి రెండు సార్లు సీబీఎస్సీ పదో తరగతి బోర్డు పరీక్షలు నిర్వహిస్తారన్నమాట. ఈ మేరకు ఒక విద్యా సంవత్సరంలో రెండుసార్లు బోర్డు పరీక్షలకు హాజరు కావడానికి వీలు కల్పించే కొత్త వ్యవస్థను ప్రవేశపెడుతుందని అధికారులు తెలిపారు.కొత్త విధానం ప్రకారం తొలి విడత పదో తరగతి పరీక్షలను తప్పనిసరిగా విద్యార్థులు అందరూ రాయవల్సి ఉంటుంది. తొలి విడత పరీక్షలు ఫిబ్రవరి నెలలో జరుగుతాయి. రెండో విడత పదో తరగతి పరీక్షలను ఆప్షనల్‌గా పెట్టింది. రెండో విడత పరీక్షలు మే నెలలో జరుగుతాయి. మే లో జరిగే పరీక్షలు మాత్రం ఆప్షనల్. అంటే మార్కులు పెంచుకోవాలని భావించే విద్యార్థులు ఈ పరీక్షలు రాయవచ్చన్నమాట. రెండు విడతల్లో మంచి స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటామని బోర్డు తెలిపింది. ఈ విధానం జాతీయ విద్యా విధానం కి అనుగుణంగా ఉందని, ఇది విద్యార్థులకు ఒకే విద్యా సంవత్సరంలో రెండవ ప్రయత్నాన్ని అందించడం ద్వారా వారి పరీక్ష ఒత్తిడిని తగ్గించడానికి అవకాశం ఉంటుందని బోర్డు తెలిపింది.మొదటి దశ ఫిబ్రవరిలో, రెండవ దశ పరీక్షలు మేలో నిర్వహిస్తామని పరీక్ష కంట్రోలర్ సంయమ్ భరద్వాజ్ అన్నారు. రెండు దశల ఫలితాలు వరుసగా ఏప్రిల్, జూన్‌లలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులు మొదటి దశకు హాజరు కావడం తప్పనిసరి. రెండవ దశ ఆప్షనల్. విద్యార్థులు సైన్స్, గణితం, సాంఘిక శాస్త్రం, ల్యాంగ్వేజ్‌లలో ఏవైనా మూడు సబ్జెక్టులలో తమ స్కోర్‌ను మెరుగుపరచుకోవడానికి రెండో దశలో పరీక్షలు రాయడానికి అవకాశం కల్పిస్తామని ఆయన వివరించారు. శీతాకాలంలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు రెండు దశల్లో దేనిలోనైనా హాజరు కావడానికి అవకాశం కల్పించామని అన్నారు. విద్యా సెషన్‌లో అంతర్గత మూల్యాంకనం ఒక్కసారి మాత్రమే నిర్వహించబడుతుంది. ఫిబ్రవరిలో ముసాయిదా నిబంధనలను విడుదల చేసి బోర్డు.. పాఠశాలలు, ఉపాధ్యాయులు, ఇతర వాటాదారుల నుండి అభిప్రాయాన్ని ఆహ్వానించింది. బోర్డు పరీక్షలను తక్కువ ఒత్తిడితో నిర్వహించాలనే ప్రయత్నాలలో భాగంగా తుది ఆమోదం తాజాగా లభించడంతో 2026 నుంచి ఈ విధానం అమలులోకి రానుంది. గత నెలలో, కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా 2026 నుంచి 10వ తరగతి బోర్డు పరీక్షలను సంవత్సరానికి రెండుసార్లు నిర్వహిస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇది మరింత ఒత్తిడి లేని అభ్యాస వాతావరణాన్ని సృష్టిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## చేర్యాల మద్దూర్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

చేర్యాలజూన్ 26,పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.పోలీస్ స్టేషన్ లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐ లకు సూచించారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారుప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలిఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారుపోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.విపిఓ, విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు.విజుబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారుసిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు

## డిఫెన్స్ అకాడమి పేరుతో మోసం..

నల్గొండ, జూన్ 26, : అది పేరుకే డిఫెన్స్ అకాడమీ.. ఆర్మీ, నేవీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలంటూ హంగూ అర్భాటాలతో ప్రచారం.. రంగురంగుల బ్రోచర్లు.. మాయ మాటలు.. శాంపిల్స్ టెస్టులు.. ఇలా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అరచేతిలో వైకుంఠం మాదిరి చూపించి.. రూ.లక్షలకు రూ.లక్షలు ఫీజుల దోపిడీకి దిగుతున్నారు. రెండు మూడేండ్లలో కొలువులంటూ నయా దందాకు తెరలేపారు.అదే నల్లగొండ జిల్లా కేంద్రానికి సమీపంలో రామయ్య డిఫెన్స్ అకాడమీ. నిజానికి కేంద్ర ప్రభుత్వం అగ్నివీర్ స్కీమ్ తీసుకొచ్చాక.. కేంద్ర భద్రత బలగాల కొలువులు ఆశించేవారి పరిస్థితి డొలాయమానంలో పడింది.కానీ రామయ్య డిఫెన్స్ అకాడమీ మాత్రం తన మాయ మాటలతో బురిడీ కొట్టించి అడ్మిషన్ల పేరుతో ఇంటిగ్రేటెడ్ కోర్సులంటూ ప్రతి ఏటా రూ.కోట్లు దండుకుంటున్నారు. ఏండ్ల తరబడిగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ తరహా దందా జరుగుతున్నా.. జిల్లా యంత్రాంగం కన్నెత్తి అటువైపు చూడకపోవడం కొసమెరుపు.ప్రస్తుతం చర్లపల్లిలో నిర్వహిస్తున్న రామయ్య డిఫెన్స్ అకాడమిని నిర్వాహకులు ఇష్టారాజ్యంగా నడిపేస్తున్నారు. వాస్తవంగా రామయ్య డిఫెన్స్ అకాడమిలో ఇంటిగ్రేటెడ్ కోర్సులంటూ విద్యార్థులకు ఎర వేస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు కేంద్ర భద్రత బలగాల కొలువులు సాధించేలా తీర్చిదిద్దుతామని నమ్మబలుకుతున్నారు. అందుకోసం ఒక్కో విద్యార్థి నుంచి రూ.1.50 లక్షలకు పైగా వసూలు చేస్తుండడం గమనార్హం.అసలు విషయం ఏమిటంటే.. రామయ్య డిఫెన్స్ అకాడమికి ఇంటర్మీడియట్ అనుమతులు లేవు. కానీ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు కాలేజీలో విద్యార్థికి అడ్మిషన్ చేయించి.. చర్లపల్లిలోని రామయ్య డిఫెన్స్ అకాడమిలో క్లాసులు చెబుతుండడం కొసమెరుపు. ఒక్క మాటలో చెప్పాలంటే.. అసలు అనుమతి లేకుండానే ఇంటర్ కాలేజీని నిర్వహించడమనేది అతిపెద్ద క్రైమ్ అని చెప్పాలి.ప్రతి విద్యార్థి దశలో కీలకంగా భావించే ఇంటర్ దశలోనే విద్యార్థిని రామయ్య డిఫెన్స్ అకాడమీ మిస్ గైడ్ చేస్తోంది. సదరు ప్రైవేటు కాలేజీలో తరగతులకు హాజరుకావాల్సి ఉన్నా.. ఏనాడూ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు అడుగుపెట్టే పరిస్థితి ఉండదు.ఎందుకంటే.. అసలు రామయ్య డిఫెన్స్ అకాడమీ నుంచి తాము ఇంటర్ పూర్తి చేస్తున్నామని అనుకుంటున్నారే తప్ప.. ఇతర కాలేజీలో అడ్మిషన్ తీసుకుంటున్న సంగతి విద్యార్థులకు తెలియకుండా రామయ్య డిఫెన్స్ అకాడమీ జాగ్రత్త పడుతోంది.నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ భారీ స్థాయి దందా ఏండ్ల తరబడిగా సాగుతున్నా.. జిల్లా యంత్రాంగానికి కాసింతైనా పట్టింపులేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. అసలే ఓ వైపు ప్రైవేటు విద్యాసంస్థల నిలువు దోపిడీతో అప్రతిష్టను మూటగట్టుకుంటున్న విద్యాశాఖ.. రామయ్య డిఫెన్స్ అకాడమీ వ్యవహారాన్ని తేల్చకపోవడం వెనుక ఆంతర్యం ఏంటో తెలియడం లేదు.జిల్లా స్థాయి అధికారులు ఉండే నల్లగొండ జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉండడం.. అధికారులు పట్టించుకోకపోవడంపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఇలాంటి అనుమతులు లేని విద్యా సంస్థల్లో చదివి దారుణంగా మోసపోయిన ఘటనలను జిల్లాకు అనుకుని ఉన్న హైదరాబాద్లో ఇటీవల కాలంలో చూశాం.కానీ ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్నా.. పట్టింపులేకపోవడం దారుణమనే చెప్పాలి. ఏదైనా ఘటన జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ముందు జాగ్రత్తగా అలర్ట్ అయ్యి విద్యార్థులను భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రాంగంపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు

## నిరుద్యోగ భృతి సాధనకై ఉద్యమిద్దాం-ఏఐవైఎఫ్

**నిరుద్యోగాంధ్రప్రదేశ్ గా మారకముందే**

**పాలకులారా మేల్కొండి.**

**ఏఐవైఎఫ్ డిమాండ్**

దేవనకొండ జూన్ 26కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్య వైఖరి కనబరుస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. రవికుమార్, ఎమ్. రామాంజనేయులు లు ఆరోపించారు. గురువారం దేవనకొండలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేసి అనంతరం నిరుద్యోగులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి. రమేష్ మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నెలకి రూ. 3వేలు చొప్పన నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు నిరుద్యోగ యువతకి ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారం చేజిక్కించు కున్నారని తెలిపారు. తీరా అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నిరుద్యోగ భృతి ఊసే ఎత్తని పరిస్థితి వుందన్నారు. నిరుద్యోగ భృతి వస్తే పోటీ పరీక్షలకు శిక్షణ పొందు దామని నిరుద్యోగ భృతి ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న నిరుద్యోగులను నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరి నెలలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ద్వారా నిర్వహించిన 'స్కిల్ సెన్సెక్స్ సర్వే' ప్రకారం 26 జిల్లాల్లో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలను సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నర పైనే ఉందన్నారు. రాష్ట్రంలో 18 నుండి 50సం॥ల మధ్య వయస్సు వారిలో ఏ ఉపాధి లేనివారు ఒక కోటి 56 లక్షల మందిఉన్నారని ప్రభుత్వగణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు.వీరిలో 52.69 లక్షల మంది ఏదో ఒక పని చేస్తున్నట్లు తెలపగా 52.74 లక్షల మంది ఏ పనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలపడం గమనార్హం.నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగించేలా శిక్షణ ఇచ్చి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రకటనలే తప్ప సంవత్సర కాలంలో నిరుద్యోగ యువతకు ఒరిగిందేమి లేదు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో సుమారు 3.20 లక్షల ఖాళీలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్న ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదలచేసే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియక కోటి ఆశలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు పోరాడితేనే భవిత అని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి ఏఐవైఎఫ్ పిలుపునిస్తున్నదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో యువతకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. నిరుద్యోగ భృతి నెలకు 3000 ఇవ్వాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖాలలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీ చేసి అమరావతిని ఫ్రిజోన్ ప్రకటించి 26 జిల్లాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కోసం, నిరుద్యోగ అర్జీ స్వీకార కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్, యువజన సంఘం మండల నాయకులు రఫీ, కోమేష్, నరేష్, రాజీవ్, ఆంజనేయులు రవి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దారికొస్తున్న దాయాది దేశం...



న్యూఢిల్లీ, జూన్ 26, ఉగ్రవాదం, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్, వాణిజ్యం వంటి సమస్యలను భారతదేశంతో మాట్లాడటం ద్వారా పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ కోరుకుంటున్నారు. భారతదేశంతో మాట్లాడటానికి తాను సిద్ధంగా ఉన్నానని సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ అబ్దుల్ అజీజ్ అల్ సౌద్‌కు ఆయన చెప్పారు.పాకిస్తాన్ వార్తా ఛానల్ న్యూస్ ప్రకారం, షాబాజ్ షరీఫ్ మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సౌదీ అరేబియాతో మాట్లాడుతూ, పాకిస్తాన్ భారతదేశంతో పీవోకే, సింధు జల ఒప్పందం, వాణిజ్యం, ఉగ్రవాదంపై చర్చలు జరపడానికి పాకిస్తాన్ సిద్ధంగా ఉందని చెప్పారు.ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, పాకిస్తాన్‌పై భారతదేశం కఠినమైన చర్యలు తీసుకుంది. పాకిస్తాన్ పౌరులను తిరిగి పంపించడం, అట్టారి వాఘా సరిహద్దును మూసివేయడం, పాకిస్తానీలకు సార్క్ వీసా మినహాయింపును నిలిపివేయడం, పాకిస్తాన్ హైకమిషన్‌లో సిబ్బంది సంఖ్యను తగ్గించడం, సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయడం వంటి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. అయితే పాకిస్తాన్ ఉగ్రవాదం, పీవోకే సమస్యను పరిష్కరించే వరకు, దానితో మరే ఇతర సమస్యను చర్చించబోమని భారతదేశం వైఖరి స్పష్టంగా ఉంది.పాకిస్తాన్ సింధూ జల ఒప్పందం అంశాన్ని ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ లోని 57 ముస్లిం దేశాల ముందు లేవనెత్తింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత వివిధ దేశాలకు పంపిన బిలావల్ భుట్టో జర్దారీ ప్రతినిధి బృందం భారతదేశంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. నీటి అంశాన్ని కూడా లేవనెత్తారు. అయితే, పాకిస్తాన్ చేసిన అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఏ దేశం కూడా పాకిస్తాన్‌కు అండగా నిలిచేందుకు ఆసక్తి చూపలేదు. ప్రపంచ దేశాల ముందు పరువు పోయినంత పనైంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మెల్ల మెల్లగా దిగివస్తోంది.65 సంవత్సరాల క్రితం 1960లో, ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారతదేశం-పాకిస్తాన్ మధ్య సింధు నది జలాల పంపిణీకి సంబంధించి ఒక ఒప్పందం కుదిరింది. ఇది రెండు దేశాలకు చెల్లుతుంది. ఈ ఒప్పందం ప్రకారం, పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ జలాలపై పాకిస్తాన్‌కు హక్కు ఉంది. తూర్పు నదులైన రావి, బియాస్, సట్లెజ్ జలాలపై భారతదేశానికి హక్కు ఉంది. ఈ విధంగా, భారతదేశానికి 20 శాతం నీరు, పాకిస్తాన్‌కు 80 శాతం నీరు లభిస్తాయి. ఈ కోణంలో, నీటి కోసం పాకిస్తాన్ ఎక్కువ ఆధారపడటం ఉంటుంది. అయితే సింధూ నది జలాలను నిలిపివేయడంతో పాకిస్తాన్ తల్లడిల్లుతోంది.పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, మే 6-7 తేదీల మధ్య రాత్రి భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. పాకిస్తాన్‌లోని లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్, జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేసింది. దీనితో ఆగ్రహించిన పాకిస్తాన్, భారత సైనిక స్థావరాలపై దాడి చేయడానికి విఫల ప్రయత్నం చేసింది. దీనికి ప్రతిస్పందనగా భారతదేశం పాకిస్తాన్‌పై చర్యలు తీసుకుంది. నూర్ ఖాన్ వంటి పాకిస్తాన్‌లోని పెద్ద వైమానిక స్థావరం భారతదేశం దాడిలో తీవ్రంగా నష్టపోయింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు చాలా పెరిగాయి.

## పల్లెల్లో ఎన్నికల వేడి

వరంగల్, జూన్ 26, (న్యూస్ పల్స్): స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల నిర్వహిస్తామని అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక బీసీలకు రిజర్వేషన్లు కూడా కేటాయిస్తామని వెల్లడించింది. బిసీల రిజర్వేషన్ల విషయంలో అనేక న్యాయపరమైన సమస్యలో ఉన్న నేపథ్యంలో.. ప్రభుత్వం కాస్త వెనుకడుగు వేసినట్టు తెలుస్తోంది. ఇటీవల బీసీల రిజర్వేషన్లకు సంబంధించి శాసనసభలో ప్రభుత్వం ఒక తీర్మానాన్ని రూపొందించి కేంద్రానికి పంపించింది. అయితే ఆ తీర్మానాన్ని కేంద్రం ఇంకా ఆమోదించలేదని తెలుస్తోంది. కేంద్రం ఆమోదించిన తర్వాత అది రాష్ట్రపతి పరిధిలోకి వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తే ఆ బిల్లుకు మోక్షం లభిస్తుంది. అయితే బీసీలు కేవలం తెలంగాణలో మాత్రమే లేరు కాబట్టి.. పైగా రిజర్వేషన్ల అంశం అనేది కేంద్ర పరిధిలోది కాబట్టి.. దీనిపై స్పష్టత రావాల్సిన అవసరం ఉంది.స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వం ఆశించినత స్థాయిలో ఆసక్తి చూపించకపోవడంతో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం రంగంలోకి దిగింది. ఇప్పటికే స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల వ్యవహారంలో సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి అనేక పిటిషన్లు వెళ్లాయి. ఆ పిటిషన్లను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం బుధవారం కీలక తీర్పు వెల్లడించింది. సెప్టెంబర్ 30 లోపు ఎన్నికల నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. వార్డుల విభజన ప్రక్రియను నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది స్పందించారు. ప్రభుత్వం తరఫున ఎన్నికల నిర్వహణకు 30 రోజుల సమయం కావాలని కోరారు. మరోవైపు ఎన్నికల నిర్వహణకు 60 రోజుల గడువు కావాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం కోరింది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసిన సర్వోన్నత న్యాయస్థానం సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను సెప్టెంబర్ లోపు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది.వార్డుల విభజన, ఓటర్ జాబితాలో మార్పులు , చేర్పులు.. కొత్త ఓటర్ల నమోదు.. రిజర్వేషన్లు.. ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఎన్నికలు జరుగుతాయని తెలుస్తోంది.. ఇక తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. పార్లమెంటు ఎన్నికల్లో 8 స్థానాలు సాధించినప్పటికీ.. అధికార పార్టీకి ఆ ఫలితాలు అంతగా ఆనందాన్ని ఇవ్వలేదు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు ఏడాదిన్నర పరిపాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో జడ్పీ చైర్మన్, ఇతర స్థానాలను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ కూడా అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తామని చెబుతున్నాయి

# రాజకీయంగా సైడ్ చేసినట్టేనా

రాజమండ్రి, జూన్ 26, సీనియర్ తెలుగు దేశం పార్టీ నేత అయిన గోరంట్ల బుచ్చయ్య చౌదరికి ఇదే ఎమ్మెల్యేగా ఆఖరి అవకాశమని పార్టీ వర్గాల్లోనే చర్చ జరుగుతుంది. ఆయన వయసు ఇప్పటికే దాటి పోవడంతో పాటు తెలుగుదేశం పార్టీలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించడంతో వచ్చే ఎన్నికల్లో గోరంట్ల బుచ్చయ్య చౌదరికి టిక్కెట్ దక్కడం కూడా కష్టమేనంటున్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఏదైనాపెద్దల సభకు పంపవచ్చున్న సంకేతాలు వెలువడుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకు మాత్రమే కాకుండా 2029 ఎన్నికల్లో ప్రధానంగా యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఇప్పటికే పార్టీ నాయకత్వం నిర్ణయించింది. ఇప్పటికే యనమల రామకృష్ణుడి వంటి దిగ్గజ నేతలనే పక్కన పెట్టింది. దీంతో గోరంట్ల బుచ్చయ్య చౌదరిని రాజకీయంగా సైడ్ చేస్తారేమోనన్న టాక్ బలంగా వినిపిస్తుంది. రాజకీయాల్లో సీనియర్ నేతగా ఆయన అందరికీ సుపరిచితుడే. ప్రకాశం జిల్లా నుంచి తూర్పు గోదావరి జిల్లాకు వచ్చి స్థిరపడిన కుటుంబమయినప్పటికీ రాజకీయంగా బుచ్చయ్య చౌదరి నిలదొక్కుకున్నారు. కమ్మ సామాజికవర్గం నేతగా ఉన్నప్పటికీ కాపులు, బీసీలు బలంగా ఉన్న చోట ఆయన అన్నిసార్లు విజయం సాధించారంటే ఆయన పట్టుదలకు, రాజకీయ చాణక్యానికి నిదర్శనమని చెప్పాలి. ఆయన పోటీ చేసినప్పుడు గెలుపులు అత్యధింగా ఉంటాయి. ఓటమి అనేది చాలా తక్కువ సార్లు ఉంది. రాజమండ్రి పట్టణ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు గెలిచిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి రాజమండ్రి రూరల్ కు వెళ్లి పోటీ చేసినా రెండు సార్లు విజయం సాధించారు. దాదాపు ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బుచ్చయ్య చౌదరి ఎన్టీఆర్ మంత్రి వర్గంలో పౌర సరఫరాల శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. నాడు టీడీపీ ఆగస్టు సంక్షోభంలో ఎన్టీఆర్ వెంట నిలిచిన బుచ్చన్న తర్వాత పరిణామాల మేరకు చంద్రబాబు పక్షాన చేరారుఅయితే తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా గోరంట్ల బుచ్చయ్య చౌదరికి మంత్రి యోగం దక్కలేదు. ఆయనకు సామాజికవర్గమే కారణమయింది. ప్రాంతమే శాపంగా మారింది. తూర్పు గోదావరి జిల్లా నుంచి ఎన్నికైన ఎమ్మెల్యల్లో కాపులు, బీసీలకు మాత్రమే కేబినెట్ లో అవకాశం కల్పిస్తుండటంతో గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేరు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన నాలుగు సార్లు ఎప్పుడూ ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. అయినా బుచ్చయ్య చౌదరి ఆశతో ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీ ప్రతి సారీ బుచ్చన్నకు నిరాశే ఎదురవుతుంది. మొన్నటి ఎన్నికల్లోనూ రాజమండ్రి అర్బన్ నియోజకవర్గం

ఆదిరెడ్డి కుటుంబానికి ముందుగానే ఫిక్స్ కావడంతో రూరల్ పై చివర వరకూ టెన్షన్ నడిచింది. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా కందుల దుర్గేష్ పోటీ చేస్తారన్న ప్రచారం జరిగింది. అయితే పవన్ కల్యాణ్ కు, దుర్గేష్ కు సర్ది చెప్పి ఆయనను నిడదవోలుకు షిఫ్ట్ చేయడంతో గోరంట్లకు చివరకు టిక్కెట్ దక్కింది. ఎమ్మెల్యేగా గెలిచినా కానీ ఆయన అనుకున్నది జరగలేదు. పార్టీని నమ్మకమైన నేతగా పేరున్న గోరంట్ల బుచ్చయ్యచౌదరిని ఈసారి కూడా పక్కన పెట్టారు. అంటే ఆయన తనకు ఇదే చివరి ఎన్నిక అని పదే పదే ఎన్నికల ప్రచారంలో చెబుతూ వస్తున్నారు. అంటే గోరంట్ల బుచ్చయ్యచౌదరి కల నెరవేరదా? అన్న అనుమానం ఆయన అనుచరుల్లో బయలుదేరింది. గోరంట్ల కూడా గత ఎన్నికల ప్రచారంలో ఇదే తన చివరి ఎన్నిక అని ఇక పోటీ చేయబోనని చెప్పడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. ఆయనకు ఈ దఫా విస్తరణలోనైనా కేబినెట్ లో అవకాశం కల్పించాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వకపోవడం మాట అటుంచి ఆయన పోటీ చేయడానికి ఇష్టపడటంలేదని చెబుతున్నారు.

# ఇంటింటికి తొలి అడుగు

విజయవాడ, జూన్ 26,ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పుడూ అంతే. ఒకరు ప్రారంభించిన కార్యక్రమాన్ని మరొకరు మొదలు పెడతారు. ఆ కార్యక్రమం సక్సెస్ అయిందా? లేదా అన్నది చూడరు. 2019 ఎన్నికల్ల వైసీపీ గెలిచిన తర్వాత అనేకసంక్షేమ పథకాలను అమలు చేసింది. దాదాపు రెండున్నర లక్షల కోట్ల రూపాయల డబ్బులను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసింది. దీంతో వైసీపీ ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎమ్మెల్యేలను గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేసింది. గడప గడపకు ప్రభుత్వం అని పేరుపెట్టింది. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే డిజైన్ తో టీడీపీ కార్యక్రమాన్ని సిద్ధం చేసింది. ఇంటింటికి తొలి అడుగు విజయయాత్రగా నామకరణం చేసింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఎమ్మెల్యేలకు చంద్రబాబు ఆదేశించారు. అంటే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సి ఉంటుంది. సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే చాలా వరకూ అమలు చేశామని, పింఛను నాలుగు వేల రూపాయలు ఇవ్వడంతో పాటు దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇవ్వడం, తల్లికి వందనం పథకం కింద పదమూడు వేల రూపాయలను ఒక్కొక్కరికి ఇవ్వడంతో పాటు ఆగస్టు పదిహేనో తేదీ నుంచి మహిళల ఉచిత బస్సు అమలు చేస్తామని చెప్పడం వంటివి చేయాలని చంద్రబాబు ఎమ్మెల్యేలకు, ప్రజప్రతినిధులకు చెప్పారు. జులై ఒకటో తేదీ నుంచి అన్ని నియోజకవర్గాల నుంచి క్షేత్రస్థాయిలో నివేదికలను చంద్రబాబు తెప్పించుకుని ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తారట. ఉచిత ఇసుక, మద్యం వంటి విషయాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఆరోపణలు ఎదుర్కొనడంతో వారిని కూడా జనం వద్దకు పంపాలన్నది చంద్రబాబు ప్రయత్నం. గత ఏడాది నుంచి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వారికి వివరించి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా నియోజకవర్గం పరంగా ఏమి మంచి జరిగిందో జనాలకు వివరించి వారిలో ఏదైనా అసంతృప్తి ఉంటే దానిని తొలగించే ప్రయత్నం చేయాలని చంద్రబాబు ఆలోచన. అయితే జనం నుంచి ఎలాంటి స్పందన వస్తుందన్నది ఎమ్మెల్యేలకు అంతుచిక్కడం లేదు.. చంద్రబాబు చేయించిన సర్వేల్లో ప్రభుత్వంపై సానుకూలత ఉన్నప్పటికీ ఎమ్మెల్యేల్లో ఎక్కువగా అసంతృప్తి ఉందని తేలింది. అందులో కొత్తగా ఎన్నికైన దాదాపు ఎనభై మంది ఎమ్మెల్యేల్లో అధిక శాతం కూడా ఉండటంతో వారిని ప్రజలతో మమేకం చేయాలని చంద్రబాబు ఈ కార్యక్రమాన్నితలపెట్టినట్లు కనపడుతుంది. దీంతో పాటు క్యాడర్ ను కూడా కలుపుకుని ఈ కార్యక్రమంలో పాల్గొనగలిగితే ఎమ్మెల్యేలకు, క్యాడర్ కు మధ్య ఉన్న గ్యాప్ కూడా తొలగిపోతుందని భావిస్తున్నారు. ఎన్నికలకు ముందు హడావిడి కాకుండా నాలుగేళ్ల ముందు నుంచే చర్యలు తీసుకోవడంతో పాటు కార్యకర్తలను కూడా మోటివేట్ చేయడం ఈ కార్యక్రమం లక్ష్యంగా కనిపిస్తుంది. మరి ఈ కార్యక్రమం ఏ మేరకు సక్సెస్ అవుతుందన్నది చూడాల్సి ఉంది.

# 5 వేల ఎకరాల్లో..ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టు.

విజయవాడ, జూన్ 26,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అమరావతి అంతర్జాతీయ స్థా?యి నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం.. అమరావతిలో మౌలిక వసతుల ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తోంది. అమరావతిని ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేసేందుకు అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అలాగే స్పోర్ట్స్ సిటీ, అమరావతిలోక్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టనుంది. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. అమరావతి కోసం అదనంగా భూమిని సమీకరించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి అదనపు భూసమీకరణకు ఏపీ కేబినెట్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.లో ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక విషయాలు వెల్లడించారు. అమరావతిలో అదనపు భూ సమీకరణకు జులై నెలాఖరులో సీఆర్డీఏ నోటిఫికేషన్ ఇస్తుందని మంత్రి నారాయణ వెల్లడించారు. అలాగే అదనపు భూ సమీకరణకు 2015 నాటి నిబంధనలే అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనికి ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. అమరావతిలో 5000 ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించనున్నారు. అలాగే 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం 10 వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ వెల్లడించారు.మరోవైపు అమరావతి భవిష్యత్తు అవసరాల కోసం అదనంగా 45 వేల ఎకరాలు సమీకరించనున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాల్సి ఉంటుందన్న ఆయన.. ఈ నేపథ్యంలో ఎక్కువ భూమి అవసరమవుతోందన్నారు. మరోవైపు అమరావతిలో అనేక సంస్థలకు ప్రభుత్వం భూములు కేటాయిస్తోంది.రాజధాని అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దే క్రమంలో పలు కంపెనీలకు, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు అమరావతిలో భూములు కేటాయిస్తోంది. ఇప్పటి వరకూ సుమారుగా 74 సంస్థలకు అమరావతిలో భూములు కేటాయించారు. మూడేళ్లలోగా అమరావతి నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

# పవన్ 2.0 ఎలా ఉంటుంది

నెల్లూరు, జూన్ 26, ఆంధ్రప్రదేశ్‌లో పొలిటికల్ హీట్ మళ్లీ పొగలు సెగలుగక్కుతోందా అంటే?.. పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయని అంటున్నారు పొలిటికల్ పండిట్స్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనకు తొలి అడుగు సభ జరిగింది. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగం చుట్టూ ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. తేడా చేస్తే? తొక్కి నార తీస్తామన్న డిప్యూటీ సీఎం మాటల్ని గుర్తు చేస్తూ?. పవన్ మళ్లీ అఫెన్సివ్ మోడ్‌లోకి వచ్చారా అంటూ చర్చించుకుంటున్నాయి రాజకీయవర్గాలు. వైసీపీ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారాయన. పోలీసులపై ఒత్తిడి తెస్తోందని, ఇలాంటి పరిస్థితిని సహించే ప్రసక్తే లేదని క్లారిటీగా చెప్పేశారు పవన్. గొంతులు కోస్తాం? అన్న బెదిరింపులు పిచ్చి ధోరణి అంటూ తీవ్రంగా స్పందించారాయన. అలాంటి అసాంఘిక వ్యాఖ్యలకు భయపడేది లేదని, శాంతిభద్రతల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిందేనని అధికారులను ఆదేశించారు. ఇప్పుడీ వ్యాఖ్యల్ని ప్రస్తావిస్తున్న విశ్లేషకులు..ఏడాది తర్వాత పవన్ తీరు మారిందని చెప్పుకొస్తున్నారు. గడిచిన ఏడాది కాలంగా?. పాలన మీద, షూటింగ్స్‌పై దృష్టి పెట్టిన డిప్యూటీ సీఎం? ఇకనుంచి రాజకీయంగా విపక్షం మీద విరుచుకుపడేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని అంటున్నారు. సుపరిపాలనలో ఈ దిశగా సంకేతాలిచ్చినట్టు అంచనా వేస్తున్నారు పరిశీలకులు. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళడమేకాకుండా? వైసీపీ ఆరోపణలకు దీటైన కౌంటర్స్ ఇచ్చే దిశగా పవన్ వ్యూహం సిద్ధం చేసుకున్నట్టు కనిపిస్తోందని అంటున్నారు. సభలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగాన్ని గమనిస్తే? ఈ విషయం క్లియర్‌గా అర్ధమవుతోందని అంటున్నారు.పవన్ వ్యాఖ్యల



ప్రకారం? గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు, అవినీతి వ్యవహారాలను విస్తృతంగా ప్రస్తావించి ఇప్పుడు ప్రజలకు వివరించాల్సిన సమయం వచ్చింది. ఇక సైలెంట్‌గా ఉంటే లాభం లేదని, వైసీపీ తిమ్మిని బమ్మిని చేసే ప్రయత్నంలో ఉందని భావిస్తున్నారట పవన్. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడం, నిజాలను ప్రజల ముందుంచడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పవన్ అభిప్రాయపడుతున్నట్టు చెప్పుకుంటున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఓవైపు పరిపాలన విషయంలో వేగంగా ఆడుగులు వేస్తుంటే?.దానికి తోడుగా పవన్ కూడా రాజకీయంగా వ్యూహాత్మక దూకుడు పెంచాలని నిర్ణయించుకున్నట్లు అంచనా వేస్తున్నారు పొలిటికల్ పండిట్స్. ప్రజా వేదికలపై ప్రభుత్వ ప్రతినిధిగా మాట్లాడుతూ? ఆల్‌రౌండర్ పాత్ర పోషించేందుకు పవన్‌కళ్యాణ్ సిద్ధమైనట్టు చెప్పుకుంటున్నారు. ప్రజలకు మంచి చేయాలంటే? నిజాలను చెప్పాలి, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు బహిర్గతం చేయాలన్నది డిప్యూటీ సీఎం ప్లాన్ అట. వాస్తవాల మీద నిర్మితమైన పాలన జరిగితేనే ప్రజలకు నమ్మకం పెరుగుతుందని సభలో అన్నారు పవన్ కళ్యాణ్. ఈ మాటలు కేవలం ఆయన వైఖరిని తెలియజేయడవే కాకుండా, ప్రతిపక్షాలపై స్పందించే కొత్త దిశను సూచిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అటు వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన రకరకాల అవకతవకలపై దర్యాప్తు వేగం పెరుగుతోంది. వాటి సారాంశాన్ని రాజకీయ పరంగా ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యతను పవన్ స్వయంగా తీసుకుంటున్నట్లు కనిపిస్తోందని అంటున్నారు. ఇందులో భాగంగా? రాబోయే రోజుల్లో ప్రెస్‌మీట్లు, పబ్లిక్ మీటింగ్స్ పెట్టే అవకాశం ఉందని అంటున్నారు. ఈ దిశగా జనసేన కార్యకర్తలకు కూడా సందేశాలు వెళ్ళబోతున్నాయట. మొత్తంగా సుపరిపాలన సభలో? పవన్ తన కొత్త రోల్ గురించి క్లియర్‌గా చెప్పినట్టే కనిపిస్తోందని అంటున్నారు పొలిటికల్ పరిశీలకులు.

# కనిపించని కోనసీమ లీడర్లు...

కాకినాడ, జూన్ 26, అమలాపురం ఎమ్మెల్యేగా గెలిచి వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన విశ్వరూప్..అప్పుడు కీలకంగా వ్యవహరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మాత్రం ఆయన పార్టీ యాక్టివిటీకి దూరంగా ఉంటున్నారట. ప్రజా సమస్యల మాట అటు ఉంచితే క్యాడర్ కష్టసుఖాలను కూడా పట్టించుకోవడం లేదట. ఇదే జిల్లా నుంచి అప్పట్లో వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా చేసిన అప్పటి ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రస్తుతం సైలెంట్‌గా ఉంటూ ఎక్కడా కనిపించడం లేదు. పార్టీ కార్యక్రమాలను కూడా గాలికి వదిలేయడంతో ముమ్మిడివరం నియోజకవర్గంలో వైసీపీ యాక్టివిటీ లేకుండా పోయిందటఇక వైసీపీ రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్న రామచంద్రపురానికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్.. గత ఎన్నికల్లో తన తనయుడు పిల్లి సూర్య ప్రకాశ్‌కు టికెట్ ఇప్పించుకుని గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. కానీ కూటమి గాలికి ఓటమి తప్పలేదు. ఎంపీ బోస్ మాత్రం రామచంద్రపురం నియోజవర్గంలో పార్టీ కార్యక్రమంలో నేనున్నానని చెప్పుకునే విధంగా తన కొడుకుతో పాటు కనిపిస్తున్నారు. కేవలం నియోజకవర్గానికి మాత్రమే పరిమితమయ్యారు. ఇక ఇదే జిల్లా నుంచి ఎమ్మెల్సీగా అవకాశం దక్కించుకున్న మరొక నేత తోట త్రిమూర్తులు. మండపేట నియోజవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన ఆయన ఏడాదిగా తన నియోజకవర్గం వరకు అరకొరగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారట. అయితే తోట త్రిమూర్తులు పెద్దగా యాక్టీవ్‌గా కనిపించడం లేదని క్యాడర్ అసంతృప్తిగా ఉన్నారట.గత ప్రభుత్వంలో ప్రభుత్వ విప్‌గా చేసి ఇప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి. ఇటీవల కాలంలో జిల్లా అధ్యక్షుడిగా పదవి ఇచ్చినప్పటికీ అది హోదాగానే ఫీల్ అవుతున్నారట ఆయన. పార్టీ కార్యక్రమాలు కానీ..ప్రజా సమస్యలపై పోరులో దూకుడు చూపించడం లేదంటున్నారు క్యాడర్.ఇక పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గం వైసీపీ పరిస్థితి చెప్పనవసరమే లేదు. అసలు ఆ లీడర్లు ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు. నేతలు ఎవరికి వారు బిజీ అయిపోవడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైసీపీ క్యాడర్ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందట. కార్యకర్తలకు భరోసా ఇచ్చే నేత లేకపోవడంతో కార్యకర్తలు అయోమయంలో ఉన్నారట. ఇప్పటికైనా అంబేద్కర్ కోనసీమ జిల్లాపై పార్టీ అధినేత జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టాలని కోరుతున్నారట క్యాడర్. జిల్లాలో రాబోయే రోజుల్లో వైసీపీ యాక్టివిటీ స్పీడప్ అవుతుందో లేదో చూడాలి.

# ఆటో బోల్తా?పదిహేనుమంది కార్మికులకు గాయాలు

నెల్లూరు,సైదాపురం మండలం కలిచేడు వద్ద కూలీల తో వెళుతున్న ఆటో బోల్తా పడింది. ఘటనలో పదిహేనుమంది మైనింగ్ కార్మికులకు గాయాలు అయ్యాయి. సైదాపురం మండలం అనంతమడుగు నుండి పొదలకూరు మండలం కొనగలూరుకు కూలీలు వెళుతున్నారు. ఆటో కలిచేడు మసీదు వద్ద అదుపుతప్పి తూము లోకి వెళ్ళి బోల్తా పడింది. క్షతగాత్రుల్లో ఇద్దరు మగవారికి ఓ మహిళ కు తీవ్ర గాయాలు అయ్యాయి.

# ఏలూరు సబ్ జైలు ముదు మహిళ ఆత్మహత్యాయత్నం

ఏలూరు, ఏలూరు సబ్ జైలు వద్ద పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్యాయత్నం చేసింది. గత కొన్ని రోజుల క్రితం భర్త సోమేశ్వరరావు (32) వేధిస్తున్నాడని భార్య లావేటి మోహిని, ఏలూరు మహిళ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టింది. భర్తను అరెస్టు చేయడం లేదని మనస్థాపానికి గురై గురువారం ఉదయం ఏలూరు సబ్ జైల్ వద్ద మోహిని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. ఘటనలో తీవ్రంగా గాయపడిన బాధిత మహిళను 108 వాహనంలో ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# గోదావరి జిల్లాల పర్యాటక కేంద్ర ప్రాజెక్టు ఈ అఖండ గోదావరి

## పర్యాటక కేంద్రంగా హేవలాక్ వంతెన

## మంత్రి కందుల దుర్గేష్

రాజమండ్రి,రూ. 94.44 కోట్ల అంచనా వ్యయంతో అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగడం శుభ సందర్భంగా భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ బ్రిడ్జి, బ్రిడ్జిలంక, పుష్కర్ ఘాట్, కడియం నర్సరీలు, నిడదవోలు కోట సత్తెమ్మ దేవాలయం,గోదావరి కాలువను సర్క్యూట్ గా ఏర్పాటు చేయనున్నాం. అఖండ గోదావరి ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారు చేసుకొని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను న్యూఢిల్లీలో కలిశాం..తొలి నుండిసంపూర్ణ సహకారం అందించి ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చారని అన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టుకు సహకరించినందుకు

కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు. సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనల మేరకు ఈ ప్రాజెక్టును మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరవ చూపించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీలకు ధన్యవాదాలని అన్నారు. 127 ఏళ్ల క్రితం బ్రిటీష్ వారు నిర్మించిన హేవలాక్ వంతెనను సుందర పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. హేవలాక్ వంతెనను కొత్త రూపు తేవాలన్న ఆలోచనకు చాలా కాలంగా ప్రయత్నం జరుగుతున్నా కార్యరూపం దాల్చలేదు. ఈ ప్రయత్నాలను కార్యరూపంలోకి తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం వేస్తున్న తొలి మెట్టు అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమమని అన్నారు.

# ఇద్దరి కంటే తక్కువ పిల్లలు ఉంటే అనర్హత

## ఏపీలో జనాలు పెంచే కసరత్తు

తిరుపతి, జూన్ 26, రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై పదేపదే హెచ్చరికలు జారీ చేస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో జనాభా ఆశించిన స్థాయిలో పెరగడం లేదని.. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ప్రమాదం తప్పదని ఆయన హెచ్చరిస్తున్నారు. తాజాగా తొలి వెలుగు సభలో సైతం దీనిపై గట్టిగానే హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్, బీహార్ మాదిరిగా ఏపీలో సైతం జనాభా పెరగాల్సిందేనని తేల్చి చెప్పారు. దీనికోసం గట్టిగానే కృషి చేస్తామని అన్నారు. అందులో భాగంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలు ఉంటేనే పోటీకి అర్హత విషయాన్ని ప్రస్తావించారు. జనాభా పెరుగుదలపై చంద్రబాబు మాట్లాడడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల పలు వేదికలపై చంద్రబాబు ఇదే అంశాన్ని ప్రస్తావించారు. దీంతో చంద్రబాబు దూరదృష్టితో ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని అర్థమవుతోంది.గతంలో ఇద్దరు హద్దు.. ఒకరు ముద్దు అన్న నినాదంతో జనాభా నియంత్రణ సాగింది. ఇద్దరికంటే ఎక్కువగా పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లోపోటీకి అనర్హులని తేల్చారు కూడా. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. జనాభా ఎక్కువగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా జనాభా నియంత్రణ కావడంతో పిల్లలు యువత సంఖ్య తగ్గుముఖం పట్టింది. నడివయస్కులతో పాటు వృద్ధుల సంఖ్య పెరిగింది. దీంతో ఉద్యోగ ఉపాధి మార్గాలు తగ్గుముఖం పట్టాయి. వాటి ప్రభావం అభివృద్ధి పై పడింది. అందుకే ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు పిల్లలను కనాలని పిలుపునివ్వడం కూడా ఆశ్చర్యం వేసింది. అయితే జనాభా పెరుగుదలతో అభివృద్ధి ముడిపడి ఉన్నందున సీఎం హోదాలో ఆయన ఈ వ్యాఖ్యలు తరచూ చేస్తున్నారు.ఉత్తరాది రాష్ట్రాలైన బీహార ఉత్తరప్రదేశ్లో జనాభా సంఖ్య అధిక సంఖ్యలో ఉంది. అక్కడ ఉద్యోగంతో పాటు ఉపాధి మార్గాలు కూడా పెరిగాయి. ప్రజల తలసరి ఆదాయం పెరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రాజ్యాంగబద్ధ నిధులు కూడా అధికంగా ఆ రాష్ట్రాలకు వస్తున్నాయి. ఒక కుటుంబ ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని తలసరి ఆదాయాన్ని లెక్కిస్తారు. అయితే ఈ విషయంలో ఆ రెండు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. అందుకే చంద్రబాబు పదేపదే ఆ రెండు రాష్ట్రాల ప్రస్తావన తీసుకొస్తున్నారు. వీలైనంతమందిని ఎక్కువగా కనాలని సూచిస్తుండడం విశేషం.మరోవైపు జనాభా పెరుగుదల కోసం ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా పరిగణించేవారు. అయితే ఇప్పుడు జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకుగాను ఏపీ ప్రభుత్వం ఆ నిబంధనను తొలగించింది. దీనికి సంబంధించిన చట్ట సవరణ బిల్లును కూడా ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఈ నిబంధనను తీసుకొచ్చారు. అయితే సంతానోత్పత్తి రేటు తగ్గడం, వృద్ధుల సంఖ్య పెరగడం వంటి కారణాలవల్ల ఏపీ ప్రభుత్వం ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. 2001లో ఏపీలో సంతాన ఉత్పత్తి సామర్థ్యం రేటు 2.6% గా ఉంది. ప్రస్తుతం అది 1.5 శాతానికి తగ్గిపోయింది. అందుకే చంద్రబాబు పదేపదే ఈ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఏపీలో జనాభా పెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు, ప్రోత్సాహకాలు పెడుతున్నారు.

# కొత్తిమీర జ్యూస్ - డయాబెటీస్, కొలెస్ట్రాల్ సహా ఈ సమస్యలకు చెక్..!!



కొత్తమీర. ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలం. శరీరానికి కావల్సిన అనేక పోషకాలు కొత్తిమీరలో ఉంటాయి. విటమిన్లు సి, ఎ, ఇలతోపాటు పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కొత్తిమీరలో పుష్కలంగా లభ్యం అవుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కొత్తిమీరను రోజూ ఉదయం పరగడుపునే జ్యూస్‌లా తీసుకోవటం ద్వారా శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. గుండె జబ్బులు, క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. కొత్తిమీర తీసుకోవటం ద్వారా ప్రయోజనాల గురించి పలు పరిశోధనలు కీలక అంశాలు వెల్లడించాయి. కొత్తమీర జ్యూస్ ప్రతీ రోజు ఉదయం సమయంలో తీసుకోవటం ద్వారా ఇందులో ఉండే మైక్రోబియ ల్ గుణాలు పలు రకాల బ్యాక్టీరియా ఫంగస్ ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. కొత్తిమీర జ్యూస్‌ను తాగితే సీజనల్ వ్యాధులను తగ్గించుకోవచ్చు. ఇందు లో సీ విటమిన్ ఎక్కువగా ఉంటుంది. రోజూ ఉదయం పరగడుపునే సేవిస్తుంటే శరరీంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరు గుతుంది. రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ అవుతుంది. ఖనీలివతీవట ఃఎ అదే విధంగా.. కొత్తిమీర ఆకుల్లో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు జీర్ణ వ్యవస్థలో ఉండే చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. షుగర్ ఉన్నవారికి కూడా ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. కొత్తిమీర జ్యూస్ రోజూ తాగితే ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి అవడంతోపాటు శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. కొత్తిమీరలో విటమిన్లు ఎ, సి, ఇ, కెరోటి నాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. కొత్తిమీర జ్యూస్‌ను సేవించడం వల్ల చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. కొత్తిమీర ఆకుల్లో ఉన్న యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గి స్తాయి. కొత్తిమీర ఆకుల్లో ఉండే క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో.. ప్రతీ రోజు ఒక కొత్తిమీర జ్యూస్ ఇలా ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.



# పీరియడ్ నొప్పుల కోసం మెడిసిన్ దండగ.. నొప్పులు తగ్గించే ఆహారాలు ఉండగా!



చాలా మంది మహిళలు పీరియడ్స్ సమయంలో చాలా అసౌకర్యాన్ని అనుభవిస్తారు. ప్రతీ నెల పీరియడ్ వస్తుంది అంటేనే భయపడేవారు లేకపోలేదు. కడుపు నొప్పి, నడుం నొప్పి సమస్యలతో లేవలేని స్థితిలో ఉండే మహిళలు ఇంకా చాలా మందే ఉన్నారు. అయితే, కొన్ని ఆహారాలు మహిళలకు సంబంధించి పీరియడ్స్ నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని మీ ఆహారంలో చేర్చడం వలన ఉపశమనం అందించవచ్చు . పీరియడ్స్ సమయంలో ఇవి తినండి మంచి పౌష్టికాహారం మహిళల మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మహిళలు పీరియడ్స్ సమయంలో కొన్ని ఆహారాలు తింటే, నెలసరి కారణంగా కలిగే కడుపునొప్పి, నడుము నొప్పి వంటి సమస్యల నుండి బయటపడవచ్చు. మహిళలు పీరియడ్స్ సమయంలో పండ్లు తింటే నెలసరి నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. అరటిపండ్లు మరియు నారింజ వంటి పండ్లు విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి. పండ్లు నెలసరి నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి. వీటితో నెలసరి నొప్పి నుండి రిలీఫ్ మహిళలు పాలకూర వంటి ఆకుకూరలను భాగంగా చేసుకోవడం వల్ల కూడా పీరియడ్స్ నొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు. ఓట్స్ మరియు బ్రౌన్ రైస్ వంటి ధాన్యాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. శక్తి స్థాయిలను నిర్వహిస్తుంది. వీటిని తీసుకోవడం పీరియడ్స్ సమయంలో వచ్చే మూడ్ స్వింగ్స్ మరియు అలసటను నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇవి తిన్నా ఆ నొప్పులు రావు బాదం మరియు వాల్నట్ వంటి పప్పులు ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటాయి. ఈ కొవ్వులు వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఫ్లాక్స్ సీడ్స్ వంటి గింజలు ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటాయి, ఇవి కూడా పీరియడ్ నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. మన ఆహారంలో తీసుకునే లీన్ ప్రోటీన్స్ కూడా నెలసరి నొప్పి నుంచి కాపాడతాయి. ంశ్రీబనీ మంచి ఆహారపు అలవాట్లతో బహిష్టు సమస్యల నుండి రిలీఫ్ చికెన్, చేపల వంటి లీన్ ప్రోటీన్లు పీరియడ్స్ సమయంలో నొప్పులను తగ్గిస్తాయి.హెర్బల్ టీలు నెలసరి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తాయి. నెలసరి సమయంలో మంచి ఆహారపు అలవాట్లతో బహిష్టు నొప్పుల నుంచి, సమస్యల నుంచి రిలీఫ్ పొందవచ్చు.

# కాలేయ ఆరోగ్యానికి ఈ పానీయాలు బెస్ట్!



మన శరీరంలో కాలేయం అత్యంత ముఖ్యమైన అవయవం అని మనం చెప్పుకున్నాం. అటువంటి కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఖచ్చితంగా ఉంటుంది. కాలేయం మన శరీరంలో రక్తాన్ని శుద్ధి చేయడమే కాకుండా, మన జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా చేసి, జీవక్రియ సక్రమంగా సాగేలా చేస్తుంది. కాలేయ ఆరోగ్యం కోసం పానీయాలు కాలేయం సరిగ్గా పని చేస్తేనే మనిషి ఆరోగ్యంగా జీవిస్తాడు. అటువంటి కాలేయ ఆరోగ్యం కోసం కొన్ని ఇంట్లోనే తయారు చేసుకునే తాగగలిగే పానీయాలు ఆయుర్వేదం సూచించింది. ఈరోజు మనం వాటి గురించి తెలుసుకుందాం. ఈ పానీయాలు తాగితే కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఉసిరి జ్యూస్ భారతీయ ప్రాచీన వైద్య విధానంలో ఆయుర్వేదం చాలా ముఖ్యమైనది. అటువంటి ఆయుర్వేదం కాలేయ ఆరోగ్యం కోసం కొన్ని రకాల పానీయాలను సూచించింది. కాలేయ ఆరోగ్యం కోసం ఉసిరి రసం తాగడం ఎంతో మంచిది. ఇది కాలేయాన్ని డిటాక్స్‌ఫై చేసి రోగనిరోధక శక్తిని పెంచి కాలేయ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయం చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. 5 5 00:04 / 01:59 కలబంద జ్యూస్ కాలేయ ఆరోగ్యం కోసం కలబంద జ్యూస్ ను తాగడం చాలా మంచిదని ఆయుర్వేదం చెప్తుంది. కలబంద జ్యూస్ లో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు కాలేయ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి. కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. పసుపు కలిపిన పాలు, గ్రీన్ టీ కాలేయ ఆరోగ్యం కోసం పసుపు కలిపిన పాలు కూడా ఎంతో బాగా ఉపయోగపడతాయి. పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్లను, యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రభావాలను కలిగి ఉంటుంది. ఇది మన శరీరంలో కాలేయానికి నష్టం జరగకుండా కాపాడుతుంది. కాలేయ ఆరోగ్యానికి గ్రీన్ టీ కూడా ఉపయోగపడుతుంది. అల్లం టీ, నిమ్మరసం, త్రిఫల నీరు అల్లం టీ కూడా కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అల్లం టీ లోకాలేయాన్ని కాపాడడానికి మన జీర్ణక్రియను సక్రమంగా నిర్వహించడానికి కావలసిన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా కాలేయ ఆరోగ్యానికి నిమ్మరసం కలిపిన నీరు, త్రిఫల పానీయం వంటివి కూడా ఎంతో బాగా ఉపయోగపడతాయి. ఈ పానీయాలను రోజువారి జీవితంలో భాగంగా చేర్చుకుంటే కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. కాలేయానికి వచ్చే ఆరోగ్య ప్రమాదాల నుండి రక్షించడానికి వీలవుతుంది. గమనిక: ఈ కథనంలో ఇవ్వబడిన వివరాలు ఆరోగ్య నిపుణుల సూచనలు మరియు ఇతర ఆరోగ్య సంబంధిత నివేదికల ప్రకారం అందించబడ్డాయి. ఇది కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్యానికి సంబంధించిన సమస్యల విషయంలో నిర్ణయాలు తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం ఉత్తమం.


# ఈ కారణాలతోనే మన నరాల ఆరోగ్యం ప్రమాదంలో... జాగ్రత్త!



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి శరీరంలోని అన్ని అవయవాలు మీదనే కాదు మన శరీరంలోని నరాల వ్యవస్థ పైన మీద కూడా ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలి. శరీరంలోని నరాలు మనం తినకూడని ఆహార పదార్థాలను తిన్నప్పుడు ప్రభావితమవుతాయి. ఆహారాల విషయంలో శ్రద్ధ తీసుకోవడం నరాల ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. కొన్ని రకాల ఆహారాలు నరాల ఆరోగ్యాన్ని ఏవిధంగా దెబ్బతీస్తున్నాయి, న్యూరోపతి సమస్యలను ఏ విధంగా పెంచుతున్నాయనేది ప్రస్తుతం తెలుసుకుందాం. ఈ ఆహారపు అలవాట్లతో నరాల సమస్యలు ప్రస్తుత జీవన శైలి విధానంలో ఫాస్ట్ ఫుడ్స్ తినడం ప్రాసెస్ చేసిన ఆహారాలను తినడం నగరాలలో అలవాటుగా మారిపోయింది. ఈ ఆహారాలు మన నరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల న్యూరోపతి వంటి సమస్యలు వస్తాయి. ఈ పరిస్థితి మన నరాలకు నష్టం కలిగించడంతో పాటు కాళ్ళ మరియు చేతులలో నొప్పికి, వాపులకు కారణమవుతుంది. నరాలపైన, మెదడు ఆరోగ్యంపైన ప్రభావం చూపే ఆహారాలు ఇవే ముఖ్యంగా నూడిల్స్, ప్యాకేజ్ చేసిన స్నాక్స్, రెడీ టు ఈట్ భోజనాలు ఏవైతే ఉన్నాయో ఇవి మన శరీరంలో అనారోగ్యకరమైన కొవ్వులను పెంచుతాయి. ఇవి అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతాయి. ముఖ్యంగా నరాలపైన, మెదడు ఆరోగ్యంపైన ఇవి ప్రభావాన్ని చూపిస్తాయి. ఫలితంగా న్యూరోపతి లక్షణాలతో ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. కండరాల బలహీనతతో నరాల సంబంధిత వ్యాధులతో కష్టపడాల్సి వస్తుంది. 5 5 00:02 / 01:59 వీటికి అలవాటు పడితే నరాల సమస్యలు పక్కా అందుకే వైద్యులు నరాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆహారం విషయంలో జాగ్రత్తలు అవసరమని చెబుతున్నారు. నరాల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని భావించేవారు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి. వారు విటమిన్లు, ఖనిజాలతో పుష్కలంగా ఉన్న సమతుల ఆహారాన్ని తీసుకున్నప్పుడు నరాలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు బాధించవు. అలా కాకుండా ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ కు అలవాటు పడితే నరాల సంబంధిత సమస్యలు భవిష్యత్తులో మిమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసి బాధ పెడతాయి. నరాల ఆరోగ్యం కోసం ఇవి తినండి ముఖ్యంగా నరాల ఆరోగ్యం కోసం పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్స్ వంటి ఆహారాలు తీసుకోవడం మంచి లాభాలను ఇస్తుంది. అంతేకాదు సమయం ప్రకారం వ్యాయామం చేయడం తగినంత నీటిని తీసుకుని శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచటం కూడా నరాల పనితీరుకు మద్దతునిస్తుంది. లివర్ ఆరోగ్యం కోసం ఈ పండ్లు తినండి నరాల ఆరోగ్యం కోసం ఏం తినాలన్న దానిపై అవగాహన అవసరం ముఖ్యంగా నరాల ఆరోగ్యం కోసం ప్రాసెస్ చేసిన ఆహారాల ప్రభావం ఏ విధంగా ఉంటుంది అనే దానిపైన నగర వాసులలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యకరమైన ఆహారపు ఎంపికలను చేసుకోవడం ద్వారా నరాల సమస్యలను తగ్గించుకోవచ్చు. దీర్ఘకాలం మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి, నరాల వ్యాధుల నుండి దూరంగా ఉండడానికి మంచి ఆహారం కూడా కీలకమనే విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి.

# కోడిగుడ్డుతో లాభాలే, ఈ సమస్యలు ఉన్న వారు తింటే డేంజర్..!!

1 కోడిగుడ్డు సంపూర్ణ పౌష్టికాహారం. ఆరోగ్య పరంగా మేలు చేస్తుంది. ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. రోజుకు ఒక గుడ్డును తీసుకోవటం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెబుతారు. గుడ్డులో కావాల్సిన ప్రొటీన్స్... మినరల్స్ లభ్యం అవుతాయి. గుడ్డుతో పలు రకాల వంటకాలు చేసుకోవటం ద్వారా శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. అయితే , కొన్ని రకాల సమస్యలు ఉన్న వారు మాత్రం కోడిగుడ్డుకు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మరి.. కోడిగుడ్లు ఎవరు తిన కూడదు... నిపుణులు ఏం చెబుతున్నారు.. కోడిగుడ్డు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం. మధుమేహం ఉన్న వారు కోడిగుడ్డు తినటం పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అయితే, షుగరు వ్యాధి గ్రస్తులు తాము చికిత్స తీసుకుంటున్న వైద్యుడి సూచనల మేరకే తీసుకోవటం మంచింది. ఇక.. చర్మ అలర్జీలు ఉన్నవారు కోడిగుడ్డును తీసుకోకపోవటం ఉత్తమమని చెబుతున్నారు. అలర్జీలు ఉన్న వారందరికీ కోడిగుడ్డు రియాక్షన్ కలిగించక పోవచ్చు. కొందరికి మాత్రం సమస్యలు ఉంటాయి. ఇటువంటి వారు కోడిగుడ్డు తిన్న తరువాత వాంతులు, విరేచనాలు అవడం, చర్మంపై దురదలు వంటి లక్షణాలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొందరికి కోడిగుడ్లను తిన్న తరువాత కడుపు ఉబ్బరంగా మారుతుంది. సరిగ్గా జీర్ణం అవ్వదు. ఆ తరువాత మలబద్ధక సమస్య ఏర్పడుతుంది. ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న వారు కోడిగుడ్లకు దూరంగా ఉండటం మంచింది. ఇక, మూత్ర పిండాల్లో రాళ్ల సమస్య ఉన్న వారికి కోడిగుడ్డు మంచిది కాదని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. కోడిగుడ్లలో ఉండే క్యాల్షియం కారణంగా కిడ్నీ లో స్టోన్స్ కరిగే గుణాన్ని తగ్గిస్తుంది. మరింత పెంచే అవకాశమూ ఉంటుంది. స్టోన్స్ వచ్చి తగ్గిన వారు లేదా ఆ సమస్యతో ఇంకా బాధ పడుతున్న వారు గుడ్లను తినక పోవటం మంచింది. అదే విధంగా అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నవారు కూడా కోడిగుడ్లను తినకూడదు. అధికంగా కొలెస్ట్రాల్ ఉంటే శరీరంలో ఎల్‌డీఎల్ పెరిగి.. రక్త నాళాల సమస్యలతో గుండె పైన ప్రభావం పడుతుంది. వీరు వైద్యుల సూచన మేరకే కోడిగుడ్లు తీసుకోవటం మంచింది.




# ధనుష్ ..మీరెంత మంచి వారో


## ప్రశంసలతో పోస్ట్ చేసిన రష్మిక





కోలీవుడ్ స్టార్ ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రలో, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందించిన తాజా చిత్రం 'కుబేర' సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న కుబేర.. మంచి వసూళ్లతో సత్తా చాటుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అదిరిపోయే కలెక్షన్లు రాబడుతోంది. ఈ మూవీ ద్వారా నాగ్ లో కొత్తకోణం కనిపించింది. ఇక ధనుష్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు అయితే ఫిదా అయ్యారు. ఇందులో సమీరా పాత్రలో నటించిన రష్మిక కూడా ప్రేక్షకులను మెప్పించింది. అయితే తాజాగా తన కోస్టార్ ధనుష్ గురించి ఒక ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకుంది రష్మిక. 'మీతో అంత పెద్ద సినిమా చేసినప్పటికీ మనిద్దరిది ఒక్క సెల్ఫీ మాత్రమే ఉంది. మీరు అద్భుతమైన వ్యక్తి, మనం మట్లాడుకున్న ప్రతిసారీ వేర్వేరు నగరాల్లో ఉన్నాం. ఇద్దరం వేర్వేరు పనులు చేసుకుంటూ మాట్లాడుకునేవాళ్లం. విశ్రాంతి ఎంత ముఖ్యమో చర్చించేవాళ్లం. కానీ, విశ్రాంతి మాత్రం తీసుకోలేదు. కుబేర నటనపరంగానే కాదు.. నిజ జీవితంలోనూ మీరు చేసే పనులు ఎంతోమందికి ఆదర్శం. చుట్టూ ఉన్న వారితో ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారు. ముఖ్యంగా మీరు సెట్‌ల్లో నాకోసం తెచ్చిన లడ్డులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. నాకు తమిళ డైలాగుల్లో మీరు చేసిన సహాయం.. నేను ఏదైనా డైలాగ్ చెప్పినప్పుడు మీరు ప్రశంసించిన తీరు. ఇవన్నీ చిన్న చిన్న విషయాలు కావచ్చు. కానీ, జీవితమంతా గుర్తుంటాయి' అంటూ ధనుష్ దిగిన సెల్ఫీ ని షేర్ చేశారు రష్మిక. తాజాగా రష్మిక మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# హిందీలో మజ్దూర్‌గా వస్తున్న రజనీకాంత్




తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహిర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగష్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి తాజాగా హిందీలో టైటిల్‌ను మార్చారు మేకర్స్. హిందీలో ఈ సినిమాను 'మజ్దూర్' అనే పేరుతో తీసుకురాబోతున్నట్లు సమాచారం. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు అని అర్థం. అయితే కూలీ అనే టైటిల్ బాగానే ఉన్నప్పటికి పేరు మార్చడంపై చాలా మంది నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గతంలో వచ్చిన అమితాబ్ బచ్చన్ కూలీ (1983), గోవిందా కూలీ నెం. 1 (1995), వరుణ్ ధావన్ కూలీ నెం. 1 (2020) వంటి చిత్రాల కాపీరైట్ సమస్యల వల్లే ఈ పేరు మార్పు జరిగిందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి.



# అనుపమ మూవీకి సెన్సార్ కష్టాలు




మలయాళ నటులు అనుపమ పరమేశ్వరన్, కేంద్రమంత్రి సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను కాస్మోస్ ఎంటర్‌టైనమెంట్స్ నిర్మిస్తుండగా.. శృతి రామచంద్రన్, మాధవ్ సురేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జూన్ 27 ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ అభ్యంతరం వలన సినిమా వాయిదా పడినట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో బాధితురాలి పాత్రకు జానకి అని దైవ సంబంధమైన పేరుని పెట్టడంపై ముంబై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చిత్రంలో జానకి అనే పేరుతో ఓ మహిళ అత్యాచార బాధితురాలిగా న్యాయపోరాటం చేస్తుందని, అయితే 'జానకి' అనేది సీతాదేవికి మరో పేరు కావడంతో, అలాంటి పేరును అత్యాచార బాధితురాలికి పెట్టకూడదని సెన్సార్ బోర్డు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో స్పందిస్తూ, జూన్ 27న విడుదల కావాల్సిన సినిమా వాయిదా పడిందని ధృవీకరించారు. ఈ నిర్ణయంపై మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ కేరళ జనరల్ సెక్రటరీ బి. ఉన్నికృష్ణన్ సెన్సార్ బోర్డు నిర్ణయాన్ని విమర్శించారు. దేవుళ్ల పేర్లు కలిగిన పాత్రలకు ఇటువంటి నిబంధనలు పెట్టడం విడ్డూరంగా ఉందని, ఇది కళాత్మక స్వేచ్ఛను అడ్డుకుంటుందని ఆయన అన్నారు. ఇలాంటి నిబంధనలు ఉంటే, హిందూ మతానికి చెందిన పాత్రలకు పేర్లు ఎంపిక చేసుకోవడం చాలా కష్టమవుతుందని ఆయన ప్రశ్నించారు. తిరువనంతపురంలోని ప్రాంతీయ సెన్సార్ కార్యాలయం ఈ చిత్రానికి ఐ/ఎ సర్టిఫికేట్ జారీ చేసినప్పటికీ, ముంబైలోని ప్రధాన కార్యాలయం ఈ టైటిల్‌ను మార్చాలని డిమాండ్ చేయడంతో ఈ సమస్య తలెత్తింది. పేరు మార్చాల్సి వస్తే, సినిమాలోని అనేక సంభాషణలను కూడా మార్చాల్సి వస్తుందని మేకర్స్ ఆందోళన చెందుతున్నారు.





# విజయ్ లవ్‌లో త్రిష...అంటూ పుకార్లు



ఓ స్టార్ హీరోతో హీరోయిన్ త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. సదరు హీరోతో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో త్రిష పంచుకుంటూ బర్త్‌డే విషెస్ తెలియజేయడం, అదే ఫొటోను ఆమె తల్లి షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీ జోడించడం అందుకు కారణం. ఆ రూమర్స్‌పై త్రిష పరోక్షంగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రేమపై పోస్టు పెట్టారు. పూర్తిగా ప్రేమలో మునిగిపోతే, అది కొందరిని తికమక చేస్తుందని పేర్కొన్నారు. తాజాగా కోలీవుడ్ హీరోయిన్ త్రిష చేసిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో రచ్చకు కారణమైంది. జూన్ 22న విజయ్ బర్త్ డే సందర్భంగా హ్యాపీ బర్త్ డే బెస్టెస్ట్ అని హగ్ సింబల్ జత చేసి విజయ్ తో పక్క పక్కనే కూర్చున్న పిక్ షేర్ చేసింది త్రిష. అంతేనా ఈ ఫోటోకు త్రిష తల్లి సైతం లవ్ సింబల్స్ జోడించి ఇన్ స్టా స్టోరీ పెట్టింది. దాంతో త్రిష, విజయ్ మధ్య లవ్ అఫైర్ ఉందని నెటిజన్స్ వీరిని లవర్స్ గా కన్ఫామ్ చేసారు. ఈ ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారని చాలా కాలం వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఈ ఇద్దరు ఎప్పుడు వాటిని ఖండించలేదు. విజయ్ అండ్ త్రిష లవ్ బర్డ్స్ అంటూ ఇప్పటి నుండే కాదు.. ఎప్పటి నుండో గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇద్దరూ కలిసి జర్నీ చేయడం, కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని కన్ఫర్మ్ చేస్తున్నారు నెటిజన్లు. రీసెంట్లీ గుడ్ పీపుల్, గుడ్ టైమ్స్ అంటూ ఓ పోస్ట్ పెట్టింది త్రిష. బర్త్ డే రోజు విజయ్ కుక్క పిల్లని ఎత్తుకున్న ఫోటో షేర్ చేసింది. కుక్క పిల్లను ఈ ఏడాదే ఫిబ్రవరిలో త్రిష దత్తత తీసుకుంది. అంటే ఆ ఫోటో రీసెంట్ గా తీసుకుంది. ఇద్దరు కలిసి త్రిష ఇంట్లో పార్టీ చేసుకున్నారన్న టాక్ నడుస్తోంది. త్రిష, విజయ్ 2004లో గిల్లీ సినిమాలో తొలిసారి జతకట్టారు. 2006లో ఆదితో పాటు రీసెంట్లీ లియోలోను కలిసి నటించారు. తన 25 సంవత్సరాల కెరీర్లో ఇప్పటి వరకు స్పెషల్ సాంగ్ చేయని త్రిష గోట్‌లో విజయ్ కోసం నర్తించింది. దీంతో ఈ ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ అనే చర్చకు బలం చేకూరింది.



# కాలక్షేపం కార్యక్రమాలు వద్దు, మీరు ప్రజలకు ఏ మేలు చేశారో చెప్పండి జగన్

## టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి సూటి ప్రశ్న



కర్నూలు(విజయ సారథి):వై.యస్. జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలో అధికారంలో ఉన్నన్ని రోజులు అన్ని వర్గాల ప్రజలకు కంటిమీద కునుకులేకుండాచేసి రాష్ట్రాన్ని సమూలంగా దోచేసి, అన్నపూర్ణ లాంటి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చేసి లక్షల కోట్ల రూపాయల భారాన్ని వేసి వెళ్లారనీ, అందుకే వారికి ప్రజలు గత సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి ఇంటికి పరిమితం చేశారనీ, అధికారం కోల్పోయిన తర్వాత జగన్మోహన్రెడ్డి మతిస్థిమితం కోల్పోయారనీ, ఏమి తోచక తన కాలక్షేపం కోసం, తనను ప్రజలు మర్చిపోతారేమోనన్న భయంతో చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారానికి దిగుతున్నారనీ తెలుగుదేశంపార్టీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆరోపించారు. ఈ రోజు పత్రికల వారితో మాట్లాడుతూ జగన్ ఇంటింటికి వంచన అంటూ కార్యక్రమాలను నిర్వహించాలనీ నిర్ణయం చేయడం వారి అమాయకత్వానికి నిదర్శనమన్నారు. ఒకపక్క తెలుగుదేశం, జనసేన, బి.జె.పి. పార్టీలు ఎన్నికలకు ముందు ఇచ్చినుటవంటి హామీలను ఇప్పటికే 80% అమలు పర్చడం జరిగిందనీ, త్వరలోనే మిగిలినవి కూడా ఆచరణలోకి రానున్నాయనీ, జగన్ మాదిరి చంద్రబాబునాయుడు గారు ప్రజల నుండి తప్పించుకొని పరదాల చాటున తిరిగే వ్యక్తికాదనీ, ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే సామాజిక పెన్షన్లను పెంచారు. ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించారు, ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేశారు. అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించారు. డి.యస్.సి. పరీక్షల ద్వారా టీచర్ పోస్టుల ప్రక్రియ ప్రారంభం, చెప్పిన మాట ప్రకారం రాష్ట్రంలో 1వ తరగతి నుండి 12 వరకు చదువుకొనుచున్నటువంటి 67,27,164 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో 8,745 కోట్ల రూపాయల నగదును ఒక్కొక్కరికి రూ.13 వేల చొప్పున ఎంతమంది పిల్లలు చదువుకొనుచుంటే అంతమందికి జమచేయడం జరిగిందనీ వివరించారు.త్వరలోనే మహిళలకు ఆడబిడ్డ నిధి, రైతులకు ఆర్థిక తోడ్పాటు ఇవ్వన్నుట్లు తెలిపారు. త్వరలోనే నిరుద్యోగ భృతి అందివ్వడం జరుగుతుందనీ తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో జగన్మోహన్రెడ్డి,వారి పార్టీ నాయకులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారనీ, జగన్ అధికారంలో ఉండగా చేసిన అప్పుల భారం ఒకవైపు, పోలవరం, అమరావతి నిర్మాణం వంటి వాటిని పూర్తిచేసేందుకు చంద్రబాబు గారు చర్యలు తీసుకోవడం, విదేశీ పెట్టుబడులను ఆకట్టుకొని రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, నిరుద్యోగ యువతకు ఉపాధికల్పించేందుకు వారు కృషిచేయడం జరుగుతున్నది. వాటిని చూసి ఓర్వలేని జగన్మోహన్రెడ్డి రోజుకొక కొత్తనాటకానికి పిలుపునిస్తున్నారనీ, ఇటవలీ యువత ర్యాలీలు, వయోవృద్దుల ర్యాలీలుగా జరిగినదాన్ని చూసిన ప్రజల అసహించుకున్నారనీ, వాటికి కూడా స్పందన లేక ఎలా వెలవెలపోయాయో ప్రజలందరికి తెలిసిందనీ గుర్తుచేశారు. జగన్ హయాంలో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలన్నీ పక్క రాష్ట్రాలకు ఎందుకు వెళ్లాయో ప్రజలకు తెలిపితే బాగుంటుందనీ జగన్కు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు పేదరికం లేని సమాజంకోసం పాటుపడుతున్నారనీ, జగన్ పాలనంతా కూడా విధ్వంసం, కబ్జాలు, మోసాలు, బెదిరింపులు, దాడులు, అస్తుల దురాక్రమణలు, అరెస్టులు, గంజాయి, డ్రగ్స్ మాఫీయాలు తప్ప ఏనాడైనా రాష్ట్రాభివృదికి కృషిచేశారా అని ప్రశ్నించారు. మీ పాలనతో విసిగి వేహారిపోయినటువంటి రాష్ట్ర ప్రజలకు నేనున్నానంటూ శ్రీ నారా లోకేష్ గారు యువగళం పాదయాత్ర చేపట్టారనీ, అట్టి సందర్భంలో ప్రజాకంతకులుగా మారిని కొంతమంది జాబితాను తయారు చేసుకున్నారనీ, అనాడు వారి రెడ్బుక్ గురించి అవహేలన చేసిన మీరు ఇప్పుడు రెడ్బుక్ అంటే ఎందుకంత వణుకుతున్నారని నిలదీశారు. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకోసం పనిచేసింది తప్ప మీలాగా పరదాల చాటున ఏనాడు చంద్రబాబు గారు ఉ ండలేదనీ తెలిపారు. ఇప్పటికైనా పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికై పాటుపడుతున్న కూటమి ప్రభుత్వంపై అవాకులు చెవాకులు మాట్లాడకుండా, పొద్దుపోని కార్యక్రమాలతో ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేయవద్దని వై.సి.పి. వారికి హితవు పలికారు.

# మహా గురుకులంలో.. జూలై 2వ తేది నుండి తరగతులు ప్రారంభం..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప(విజయ సారథి):పేద విద్యార్థులకు అధునాతన వసతులు, నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో బి.మఠంలో నిర్మించిన డా. బి.ఆర్. అంబేద్కర్ బాలుర మహా గురుకులంలో జూలై 2వ తేదీ నుండి తరగతులు ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.గురువారం కాలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో బి.మఠం మండలంలో నూతనంగా ఏర్పాటైన డా.బి.ఆర్.అంబేద్కర్ మహా గురుకులం (బాలుర) విద్యాలయంలో తరగతుల ప్రారంభానికి సంసిద్ధత, ఏర్పాట్లు, విద్యార్థుల అడ్మిషన్ సంబందిత అంశాలపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బి.మఠం మండల కేంద్రానికి సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం వచ్చే నెల 2వ తేదీ నుండి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనుందన్నారు.960 మంది విద్యార్థులకు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో ఈ విద్యా సంవత్సరానికి గాను 800 మంది విద్యార్థులతో అడ్మిషన్లను పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే సగిలేరు, బి.మఠం గురుకుల పాఠశాలల పాత భవనాల్లోని 660 మంది విద్యార్థులను కూడా మహా గురుకులంలోకి షిఫ్ట్ చేయడం జరుగుతోందన్నారు. కొత్త అడ్మిషన్లకు సంబంధించి.కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా కొనసాగుతొందన్నారు. తరగతుల ప్రారంభం అయ్యే నాటికి మహా గురుకులంలో ఎలాంటి మౌళిక సదుపాయాల కొరత లేకుండా చూడాలన్నారు. ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, డైనింగ్ రూమ్, డార్మెటరీ రూమ్స్ లతోపాటు రోడ్లు, విద్యుత్, వాటర్, గ్రీనరీ, ఉద్యాన మొక్కల ప్లాంటేషన్, డ్రిప్ ఇరిగేషన్ తదితర అన్ని రకాల సౌకర్యాలను ఎలాంటి కొరత లేకుండా సమకూర్చాలన్నారు. ఆధునాథనమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించే మహా గురుకులంలో చేరేందుకు అర్హులైయిన పేద విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఇంకనూ ఏవైనా సదుపాయాల పెండింగ్ ఉంటే జూలై 2వ తేదీ లోపు సిద్దం చేయాలని సంబందిత అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, సాంఘిక సంకేమ గురుకుల విద్యాలయాల జిల్లా కో. ఆర్డినేటర్ ఉదయశ్రీ, డీఈవో శంశుద్దిన్, ఎస్ఎస్ఏ ఎపిసి ఎ. నిత్యానందరాజులు, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, కాంట్రాక్టు ఏజెన్సీ, పీఆర్, ఏపీఎస్పీడిసిఎల్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలి

## భీమవరంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ




భీమవరం జూన్ 26 దేశ భవిష్యత్తును కుంగదీసే మాదక ద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలని వరల్డ్ హ్యూమన్స్ రైట్స్ ఇంటర్నేషనల్ చైర్మన్లు రావూరి బాలరాజు (హైదరాబాద్), చిక్కళ్ళ మధుబాబు (హైదరాబాద్), వానపల్లి రామకృష్ణ (రాజమండ్రి) అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ ఈగల్ శాఖ, వరల్డ్ హ్యూమన్స్ రైట్స్, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులతో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీని భీమవరం జెపి రోడ్డులో నిర్వహించారు. వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగించిన అమ్మిన 1972 నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. వరల్డ్ హ్యూమన్స్ రైట్స్ ఎపి చైర్మన్ పర్రిపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే బంగారు భవిష్యత్ నాశనమవుతుందని, మాదక ద్రవ్యాలు సేవించిన, కల్గి ఉన్నా చట్ట ప్రకారం శిక్షర్హులన్నారు. పోలీస్ ఈగల్ శాఖ అడ్వైజర్ చెరుకువాడ రంగసాయి, శ్రీఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ డా ఎ అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ మావుళ్లు మాట్లాడుతూ యువత భవిష్యత్తును, కుటుంబ జీవితాలను హరిస్తున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం జెపి రోడ్డులోని ఆదిత్య కళాశాల నుంచి 400 మంది విద్యార్థులచే బాంబే స్వీట్స్ సెంటర లోని గాంధీజీ విగ్రహం వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ హరికృష్ణ, జయ కుమార్, ఈగల్ శాఖ కానిస్టేబుల్స్ కే మురళీ, వి నాగేశ్వరరావు, పిడి రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన నేటితరం విద్యార్థుల చేతుల్లో ఉంది



పెనుమంట్ర జూన్ 26 మాదకద్రవ్యాల నిర్మూలన నేటితరం విద్యార్థుల చేతుల్లో ఉందని, అందుకు విద్యార్థులంతా నడుం బిగించాలని ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం మార్టేరు జంక్షన్ నందు ఆచంట నియోజకవర్గంలోని నాలుగు మండలాల విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు పితాని మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, నిర్మూలల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్తు అందించాలన్నారు. ఒక మంచి ఉద్దేశంతో మత్తు పదార్థాల నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా పెనుగొండ పోలీస్ సర్కిల్ పరిధిలోని పెనుమంట్ర మండలం మార్టేరు గ్రామంలో మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం. విద్యార్థుల దృష్టి అంత జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడితే మానసిక, శరీరిక పాడు చేస్తుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. విద్యాసంస్థలు,గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ వారు, విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు, కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఈనెల 29న భీమవరంకు పిసిసి అధ్యక్షురాలు షర్మిల రాక

## సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలి ..

## జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజు..

భీమవరం జూన్ 26 రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈనెల 29వ తేదీన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి భీమవరం రానున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజు తెలిపారు. గురువారం భీమవరం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భీమవరం ఆనంద పంక్షన్ హాల్లో పార్టీ సర్వసభ సమావేశం జరుగుతోందని, ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర పర్యటన సాగుతుందని, జిల్లాలోని కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఉదయం 11 గంటల నుంచి సమావేశం జరుగుతుందని తెలిపారు.

# హోటల్స్,స్వీట్ హోమ్స్, బేకరీ యాజమాన్యం, ఆరోగ్యవంతమైన ఆహార పదార్థాలను, ప్రజలకు అందించాలి

## ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం, జూన్26 తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం హోటల్స్ మరియు స్వీట్ అండ్ బేకరీ అధ్యక్షులు పైబోయిన రఘు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి గజమాలతో సత్కరించారు. ముందుగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన. మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన తినుబండారులను ప్రజలకు అందించి వారి మన్నలనను చోరుగోనేలా వ్యాపారాలు చేయాలని కోరారు. ఆహార పదార్థాల విషయంలో ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. హోటల్ యాజమాన్యం వారు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భద్రత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అటువంటి వృత్తి ని నమ్ముకున్న హోటల్ యాజమాన్యాలకు అతిథులే దేవుళ్ళని వారికి సదుపాయాలలో ఎటువంటి ఆటకం లేకుండా చూసుకోవాలని తెలిపారు. హోటళ్లలో వంటశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు వేగి శ్రీనివాస్ నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# కళాశాల యాజమాన్యం విద్యార్థుల సెర్టిఫికెట్స్, అడ్మిషన్ రిజిస్టార్ కోసం సమాధానం చెప్పాలి




నర్సాపురం జూన్ 26 నర్సాపురం బిజిబిఎస్ మహిళ కళాశాలలో కరస్పాండెంట్ అవినీతిని బయటపెట్టినందుకు కళాశాల లో చదివే విద్యార్థుల సర్టిఫికెట్స్ ను ఎత్తుకుపోయి, అడ్మిషన్ రిజిస్టర్ ని సహితం ఇంట్లో దాచుకుని ఆ నెపంతో ఆ నేరాన్ని కళాశాల సిబ్బంది అయిన మా మీద మోపడానికి ప్రయత్నం చేయడంతో బిజిబిఎస్ నిజాలని కళాశాల ఆర్జేడీ ముందు బయటపెట్టడం జరిగింది. ఆ కారణంగా మమ్మల్ని తీసేసామని మా నలుగురు కాలేజీ ఆవరణం లోపలికి రావడానికి వీలులేదని కరస్పాండెంట్ అంటే సుప్రీం పవర్ అని మా నలుగురి మీద హుకుం జారీచేశారు. ఈ క్రమంలో కళాశాల లోపలికి రానివ్వట్లేదు అని నలుగురు సిబ్బంది గేట్ బయటే కూర్చొని న్యాయం జరిగే వరకు నిరసన వ్యక్తంచేస్తున్నట్లు, కళాశాల మేనేజ్మెంట్ సభ్యులై సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు.

# వృద్ధులకు వికలాంగులకు ఇంటికి రేషన్ సరుకులు

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

పాలకోడేరు: జూన్ 26, :ప్రభుత్వ ఆదేశాల మేరకు 60 సంవత్సరములు పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచంపై ఉన్న వారికి జూన్ 26వ తేదీ నుండి ఇంటికి రేషన్ సరుకులు అందజేస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ప్రక్రియలో భాగంగాగురువారం పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామం షాపు నెంబర్ 43 సంబంధించిన నిత్యవసర సరుకులను కార్డుదారుల ఇంటికి వెళ్లి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు వికలాంగులు మంచం పై పడి ఉన్న వారికి చౌక దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు ఇంటికి తీసుకుని వెళ్లి అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి నెల ఆఖరి ఐదు రోజుల్లో ఖచ్చితమైన తూకంతో సరుకులను ఇంటికి తీసుకుని వెళ్లి అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి రేషన్ షాపు డీలర్ లను ఆదేశించారు.ఈ సందర్భంలో పాలకోడేరు తహసిల్దార్ ఎన్.భారత రాజ్యలక్ష్మి, ఏఎస్ఓ ఎం.రవిశంకర్, సిఎస్ డిటి శేషయ్య, ఆర్ ఐ, తదితరులు ఉన్నారు.



# తరగతుల విలీనం ఆపాలి :ఏఐఎస్ఎఫ్




మంత్రాలయం(విజయ సారథి):అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ,జీవో నెంబర్ 102, 103,104 రద్దుచేసి పాత విధానంలోనే విద్యను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని , ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ డిమాండ్ వారి ఆధ్వర్యంలో ఎంపీపీ పాఠశాల నుండి తహశీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ,గ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న పిల్లలు స్కూల్ మెర్జ్ చేయడం ద్వారా ఎలిమెంటరీ స్కూల్ విద్యా విధానం పూర్తి స్థాయిలో నిర్వీణం అయ్యే పరిస్థితి పడుతుందన్నారు.కావున ఏక ఉపాధ్యాయ పాఠశాలలతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఎలిమెంటరీ పాఠశాలలు కూడా నడిపే విధంగా తమరు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా తల్లికి వందనం ఇంకా కొంతమంది తల్లుల ఖాతాలో జమ కాలేదు వాటిని కూడా త్వరగా డబ్బులు పడేటట్లు చూడాలని తహసిల్దార్ రమాదేవి మేడంకి వినతి పత్రం ఇచ్చారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు అరుణాచారి వీరేశ్ దివాకర్ విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వేగం, నాణ్యత, నిష్పక్షపాతంగా ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**రెవిన్యూ రికార్డులను పటిష్టంగా నిర్వహించాలి**

**:జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్**



పగిడ్యాల(విజయ సారథి):మండలంలో ప్రజల సమస్యలను వేగం, నాణ్యత, నిష్పక్షపాతంగా సత్వరం పరిష్కరించేలా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ మండల అధికారులను ఆదేశించారు. గురువారం పగిడ్యాల మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జేసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డు రూము, కార్యాలయ రికార్డులను పరిశీలించారు. తాసిల్దార్ మరియు సిబ్బంది రోజువారి కార్యక్రమాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను అందించాలన్నారు. పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, రీ సర్వే అంశాలపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ప్రజల సమస్యల పట్ల ఎలాంటి అశ్రద్ధ వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని జేసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు, డీటీలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోసురక్షితమైన త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**పత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గంఏలేశ్వరం మండలం పేరవరం గ్రామంలో గురువారం నూతనంగా 40 వేలలీటర్లు కెపాసిటీ గల ఓవర్ ట్యాంక్ సుమారు 28లక్షలతో నిర్మాణ పనులకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా శంకుస్థాపన చేశారు. గ్రామటిడిపి నాయకుడు అవసరాల సూర్యప్రకాశరావుఆధ్వర్యంలో అంతకుముందు ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరంకూటమి శ్రేణులతో కలిసి వాటర్ ట్యాంక్ నిర్మాణ ప్రాంతంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ ప్రజలకుత్రాగునీరు అందించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది అన్నారు.. నియోజకవర్గ ప్రజలకు సురక్షిత త్రాగు నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు అవసరాల సూర్యప్రకాశరావు, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,జ్యోతుల పెదబాబు,బర్లకృష్ణార్జునరావు, మోర్త నాగేశ్వరరావు, ములుగు రవికుమార్, సర్పంచ్ బేరిసత్య వరలక్ష్మి, కాటుపల్లి రాజబాబు, నొక్కి పవన్ కుమార్, కర్రీ సుబ్బారావు , సూర్య ప్రకాశరావు,వాసంశెట్టి సూర్యనారాయణ మరియు కూటమి శ్రేణులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ

**ఒకప్పుడు పెద్దపెద్ద నగరాలకే పరిమితమైన ఈ మాదకద్రవ్యాలు ఇప్పుడు పట్టణాలకు గ్రామాలకు పాకింది**

**టీడీపీ ఇంచార్జ్**




మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం టౌన్ లోని గురువారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీస్ స్టేషన్ నుండి విధులు గుండా ప్రయాణిస్తూ రాఘవేంద్ర స్వామి సర్కిల్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అధికారులు,విద్యార్థులు మరియు సిబ్బంది మరియు అకల్ డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్ రోగులు,అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ గారు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వలన సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. ఇది ఆందోళన కలిగించే విషయమని,ఒకప్పుడు పెద్దపెద్ద నగరాలకే పరిమితమైన ఈ మాదకద్రవ్యాలు ఇప్పుడు పట్టణాలకు,గ్రామాలకు పాకింది. ధూమపానం,మద్యపానం తో సరదాగా మొదలయ్యి ఈ అలవాటు మాదకద్రవ్యాల దాకా విస్తరిస్తుందని దీనిని పూర్తిగా అరికట్టాలి. విద్యార్థులలో అవగాహన పెంచేందుకే ఈ ర్యాలీని చేపట్టామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రాలయం సిఐ రామానుజులు, ఎస్సై శివాంజల్, మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్ టిడిపి నాయకులు,కార్యకర్తలు అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేపట్టాలి

**30వ తేదీ లోపల ఈ ప్రక్రియ పూర్తి చేయాలి.:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.**

**అనంతపురం రూరల్ లోని కామారుపల్లిలో 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**




అనంతపురం(విజయ సారథి):65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గురువారం అనంతపురం రూరల్ మండలంలోని కామారుపల్లి గ్రామంలో 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని, కార్డుదారురాలికి రేషన్ సరుకులను జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి 30వ తేదీలోపల 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను పూర్తి చేయాలని ఆదేశించారు. 65 సంవత్సరాల పైబడిన వారు, వికలాంగులు, మంచానికే పరిమితమైన వారు ఎవరు కూడా ఎఫ్.పి షాపు వద్దకు రాకుండా చూసుకోవాలన్నారు. ఎవరికి సంబంధించిన వారి బియ్యం, చక్కెరలాంటి రేషన్ సరుకులు వారి ఇంటి వద్దకే వెళ్లి చేర్చాలన్నారు. ఈ సందర్భంగా 65 సంవత్సరాల పైబడి ఉంది కాబట్టి మీరు షాపుకు వెళ్లాల్సిన అవసరం లేదు, ఇంటి వద్దకే వచ్చి సరుకులు ఇస్తారు, ఈ విషయం మీకు తెలియజేశారా అంటూ రేషన్ కార్డుదారురాలు నారాయణమ్మను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బియ్యం నాణ్యత బాగుందా, బియ్యంతో ఏం చేస్తారు? అన్నం వండుకుంటారా, అంటూ పలు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చే 2.5 కిలోమీటర్ల రోడ్డును 16 లక్షల రూపాయలతో డిఎంఎఫ్ ఫండ్స్ కింద మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని తహసీల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మోహన్ రావు, ఎఫ్.పి షాపు డీలర్ యమున, విఆర్ఓ రామకృష్ణ, ఆర్ఐ సందీప్, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత భారత రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలి

**సెట్కూరు సీఈఓ డా, కె.వేణుగోపాల్**

నంద్యాల(విజయ సారథి):జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూరు కార్యాలయం ఆధ్వర్యంలో నందికొట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంవిధాన్ హత్య దివస్ ను పాటించారు. సెట్కూరు సిఇఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ (అత్యవసర పరిస్థితి) 1975 జూన్ 25 నుండి అమలులోకి వచ్చి 1977 మార్చి 21న 1977 మార్చి 21 వరకు, అంటే 21 నెలల పాటు కొనసాగిందని తెలిపారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గారు అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి 50 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన జూన్ 25న సంవిధాన్ హత్య దివస్ గా జరుపుకోవాలని కేంద్రం ప్రభుత్వం గెజిట్ను విడుదల చేసినదని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితి సమయంలో ఎన్నో బాధలు అనుభవించిన వారిని స్మరించుకునే ఉద్దేశంతో, రాజ్యాంగ దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాడిన వారందరికీ నివాళులు అర్పించేందుకు మరియు ప్రజలకు భారత రాజ్యాంగ విశిష్టత తెలియపరిచే అవగాహనా కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు మరియు అన్నివర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఎమెర్జెన్సీ వంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రజలందరూ ముఖ్యంగా యువత రాజ్యాంగము పట్ల అవహగాహన పెంచుకొని రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాలని కోరారు. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీ సోమ శివా రెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశంలో ఇప్పటికి మూడు సార్లు ఎమర్జెన్సీ విధించినప్పటికీ రెండు సార్లు యుద్ధాల కారణంగా విధిస్తే 1975 జూన్ 25 వ తేదీన విధించిన ఎమర్జెన్సీ చరిత్ర పుటలలో నిలిచిపోయిందని అన్నారు. ఎమర్జెన్సీ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ స్మరించుకునేందుకు ఈ సంవిధాన్ హత్య దివస్ పాటిస్తారని తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రఘు రామాచార్యులు గారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో పత్రికలను సెన్సార్ చేశారని, దాదాపు 100,000 మందికి పైగా ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడిన వారు జర్నలిస్టులు, మరియు అసమ్మతివాదులు జైలు పాలయ్యారని, కేంద్ర ప్రభుత్వం ప్రజలలో చైతన్యం తేవడం కోసం సంవత్సర కాలం పాటు పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఇందులో అన్ని వర్గాల ప్రజలు, యువత భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్యాం బాబు, కళాశాల అధ్యాపకులు సురేష్ బాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ మండల కమిటీల సమావేశం



వెల్దుర్తి(విజయ సారథి):సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ మాదిగ సభాధ్యక్షతలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం గురువారం నిర్వహించారువెల్దుర్తి మండలం ఎమ్మార్పీఎస్ ఆఫీసులో సమావేశం నిర్వహించి జులై 7.న రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగాముఖ్యఅతిథి పులి కుంట్ల గోపి మాదిగ కర్నూలు జిల్లా ఇన్చార్జ్ దుమ్ము చిన్న మాదిగఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నూలు జిల్లా ఇంచార్జ్,పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు జులై 7వ తేదీన ఈ గ్రామంలో జెండా ను ఆవిష్కరణ చేయాలని అదేవిధంగా ఆరోజు ఇన్ని రోజులు మన పోరాటానికి అండగా ఉండి నిలిచిన ప్రతి ఒక్క కులానికి మనం కృతజ్ఞతలు తెలియజేయాలని అదేవిధంగా ఆరోజు గ్రామ సర్పంచ్ ఆహ్వానించి వారికి సన్మానం చేయాలని వారన్నారు గత 30 సంవత్సరాల నుండి కేవలం వర్గీకరణ కొరకే కాకుండా అనేకమైన పథకాల కొరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎన్నో ఉద్యమాలు చేసి ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్ పెంపు మరియు వృద్ధాప్య, వితంతు, పెన్షన్ పెంపు కొరకు ఉద్యమాలు చేసి సాధించి పెట్టిందని వారు గుర్తు చేశారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం గౌరవ మంద కృష్ణ మాదిగ గారు సమాజానికి చేసిన సేవలకు గుర్తించి పద్మశ్రీ ప్రకటించడం జరిగింది రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు రావడం మన జాతికే గర్వకారణం అని వారన్నారు ప్రతి గ్రామంలో విద్యార్థులని మంచిగా చదివించి మనం సాధించిన వర్గీకరణ ఫలాలను అందరం అనుభవించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు నాయకంటి గిడ్డయ్య మాదిగ సీనియర్ నాయకులు మాసపోగు బజార్ మాదిగ, బజార్ మాదిగ,మోషే, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మణ్, సూర్యచంద్ర, వెంకటేష్, మధు శేఖర్, కృష్ణ, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## కాలువ పూడికతీతలు పనులు ప్రారంభించిన పత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2 కోట్ల 28 లక్షల రూపాయలవ్యయం తో సాగునీటి కాలువల పూడికతీతలు మరమ్మత్తులకు పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు. ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం నగర పంచాయతీలో తిమ్మరాజు చెరువు ఆయకట్టుకు నీ అందించే సాగునీటి కాలువలకు, రూరల్ మండలంలో లింగంపర్తి లో సాగునీటి కాలువలకు 38 లక్షల రూపాయలతోచేపట్టనున్న మరమ్మతులపనులకు ఎమ్మెల్యే వరుపులసత్యప్రభ, జనసేన నేత మేడిశెట్టి బాబి, స్థానిక నేతలు రైతులు, కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను విస్మరించిందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటుందనితెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభం దశలో భాగంగా రైతులకు సాగుకు నీటి ఎద్దడి నివారణ దిశగా సాగునీటి కాలువలు మరమ్మత్తులకు పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రత్తిపాడు మండలంలో గల సుబ్బారెడ్డి సాగర్ సాగినీటి కాలువలకు 66 లక్షలు రూపాయలతో మరమ్మతులు చేపట్టనున్నామని. శంఖవరం మండలంలో 53 లక్షల రూపాయలతో సాగినీటి కాలువలకు మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు, సూతి బూరయ్య, ఏలేశ్వరం నగర ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేత ఇంట్లో భారీ దొంగతనం..

ఓ టీడీపీ నేత ఇంట్లో భారీ చోరీ జరిగింది. దొంగలు పక్కా ప్లాన్‌తో ఇంటిని దోచేశారు. కోటి రూపాయల విలువ చేసే సొత్తు ఎత్తుకెళ్లిపోయారు. సదరు టీడీపీ నేత కుటుంబం షిరిడి యాత్రలో ఉండగా ఈ దారుణం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. సత్యవేడు నియోజకవర్గం కేవీబీపురం మండలం ఆరె గ్రామానికి చెందిన టీడీపీ నేత గార్లపాటి ప్రకాష్ రావు బుధవారం భార్యతో కలిసి షిరిడి యాత్రకు వెళ్లారు. ప్రకాష్ రావు ఇంట్లో ఎవరూ లేరని తెలుసుకున్న దొంగలు చోరీకి ప్లాన్ చేశారు.అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత తలుపులు పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువా లాకర్‌లో ఉన్న 120 సవర్ల గోల్డ్, ఐదు కేజీల వెండి, 10 లక్షల రూపాయల డబ్బు ఎత్తు కెళ్లారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com